# రూ.2 వేల నోటుకు చెల్లు చీటీ

**నోట్ల రద్దుతో నగరవ్యాప్తంగా కలకలం**


**సెప్టెంబరు 30 వరకు మార్పిడికి అవకాశం**



హైదరాబాద్, మే 19 ప్రభాతవార్త : రూ.2వేల నోట్ల రద్దుతో నగరవ్యాప్తంగా కలకలం రేగింది. అయితే తమ వద్ద ఉన్న నోట్లను బ్యాంకుల్లో మార్చుకోవచ్చని, డిపాజిట్ చేసుకోవచ్చని ఆర్బీఐ తెలపడంతో..తమ దగ్గర ఉన్న 2వేల నోట్లను ఎలా మార్చుకోవాలనే ఆందోళన ప్రజల్లో నెలకొంది. దీనికి కూడా పరిష్కారం చూపించినా..శనివారం నుంచి బ్యాంకుల వద్ద క్యూలైన్ల రద్దీ తప్పకపోవచ్చు.

**ఎలా మార్చుకోవాలంటే..**

- ప్రజలు తమ దగ్గర ఉన్న 2వేల నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్ చేయొచ్చు.
- దీనికి తగిన డబ్బును రూ.500, రూ.100 నోట్ల కింద మీకు తిరిగి చెల్లిస్తారు.
- బ్యాంకుల్లో రూ.2వేల నోట్లను మీ అకౌంట్‌లో డిపాజిట్ చేసుకోవచ్చు
- రోజుకు 20వేల రూపాయలను మాత్రమే డిపాజిట్ చేయాలి. అంటే 10 నోట్లను మాత్రమే
- పది 2వేల నోట్లను మీ బ్యాంక్ అకౌంట్‌లో డిపాజిట్ చేసే అవకాశం
- ఒక వేళ మీకు బ్యాంకు అకౌంట్ లేనట్లయితే.. ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లోనూ మార్చుకోవచ్చు.



హైదరాబాద్ వార్త



# వాహనాలు జాగ్రత్త!

**ఎండలు మండుతున్నాయ్ ■ ఇంజన్‌లో మంటలతో కాలిపోతున్న కార్లు, బైకులు**

**చర్యలు తీసుకోకపోతే తీవ్ర నష్టాలు తప్పవు ■ వాహనాలపట్ల కనీస జాగ్రత్తలు అవసరం**

పెట్రోల్ ఆపివేయాలి..

ద్విచక్ర వాహనాన్ని నిలిపినప్పుడు తప్పనిసరిగా పెట్రోల్ ఆఫ్ చేయాలి. లేకపోతే పెట్రోల్ ఓవర్‌ఫ్లో అవుతుంది. ఇంజన్ నుంచి బయటకు లీకైతే కొద్ది దూరం వెళ్లాక ఇంజన్ వేడికి మంటలు వచ్చే ప్రమాదం కూడా లేకపోలేదు. ఓవర్ ఫ్లో అయితే అందులో అయిల్ పూర్తిగా అవిరయ్యే వరకు బండి స్టార్ట్ కాదు. పెట్రోల్ బంకుల్లో ఎండాకాలం ఫుల్‌ట్యాంక్ పెట్రోల్ పోయించకూడదు. చాలావరకు ఆవిరైపోతుంది. అవసరం మేర పెట్రోల్ పోయించుకోవటం మంచిది.



హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త: భానుడు రోజురోజుకూ మరింత ఉగ్రరూపం దాల్చుతున్నాడు. జనం ఎండ నుంచి రక్షణ కోసం అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జీవితంలో భాగమైన వాహనాలను మాత్రం అంతగా పట్టించుకోవడం లేదు. వర్షాకాలంలో రక్షణ లేకుంటే తడిసి తుప్పుపడతాయి. ఎండాకాలంలోనూ సమస్యలు తలెత్తుతాయి. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఆర్థిక నష్టాలతోపాటు ప్రమాదాలకు గురయ్యేఅవకాశం ఉటుంది. ఇటీవల రోడ్లపై వాహనాలు తగలబడుతుండటం, ఈ ఘటనలు వరుసగా చోటు చేసుకుంటున్న ఈ నేపథ్యంలో వేసవిలో వాహనదారుల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం.

**విశ్రాంతి అవసరమే..** ఎండలో కాస్త తిరిగొస్తే ఏ చెట్టు నీడనో, ఇంట్లోనో కాస్త విశ్రాంతి తీసుకుంటాం. బండికి కూడా విశ్రాంతి అవసరమే. సాధారణ రోజుల్లో కన్నా వేసవిలో ఇంజన్ వేడెక్కుతుంది. ఈసమయంలో ప్రతి 30కి.మీలకు ఒకసారి బండిని ఆపి ప్రయానిస్తే మేలు. కనీసం అయిదు నిమిషాలు ఆపి తిరిగి ప్రయాణం చేస్తే మంచిది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలవరకు ద్విచక్రవాహనాలపై ప్రయాణించకపోవడమే మేలు. హెల్మెంట్ వాడితే ఎండనుంచి కూడా రక్షణ లభిస్తుంది.

**టైర్లు ట్యూబ్‌లు చెక్ చేసుకోవాలి..** తీవ్రమైన ఎండలో ప్రయానిస్తుంటే వేడివల్ల ట్యూబ్ పలిగిపోయే ప్రమాదం ఉంది. వాహనం వేగంలో ఉంటే తీవ్రగాయాలపాలయ్యే అవకాశం ఉంటుంది. ఎక్కువ పంక్చర్లు అయిన ట్యూబ్‌లను తొలగించకపోతే మళ్లీమళ్లీ గాలిపోతుంది. కాబట్టి కొత్త ట్యూబ్‌లు వేసుకోవడం అవసరం. ఎండల వల్ల టైర్లలోనూ గాలి తగ్గే అవకాశం ఉటుంది. ఎప్పటికప్పుడు గాలిని చూసుకోవాలి.


**ఎండలో నిలిపితే ఎన్నో నష్టాలు..** ద్విచక్రవాహనాలు కార్లను మండే ఎండలో నిలపకూడదు. వీలైనంత వరకు నీడలోనే నిలపాలి. వాహనంపై రక్షణగా ఏదైనా కప్పాలి. లేదంటే వాహనం వేడెక్కడంతోపాటు రంగుపోయే ప్రమాదం ఉంటుంది. ద్విచక్రవాహనాలు పక్కస్టాండ్ చేసి నిలిపితే.. సూర్యకిరణాలు బండికి ఒకవైపు తగలటం వల్ల రంగు ఒకవైపు వెలిసిపోతుంది. మరోవైపు రంగు అలానే ఉంటుంది. ద్విచక్ర వాహనాన్ని ఎండలో నిలిపితే మళ్లీ దానిపై కూర్చోవడం కష్టమే.

**ఇలా చేస్తే మంచిది..** దూర ప్రాంతాలకు ప్రయాణించాల్సి ఉంటే ఉదయం ఎండకరాకముందే వెళ్లాలి లేదా సాయంత్రం అయిదుగంటల తర్వాత బయలుదేరితే మంచింది. ఉష్ణోగ్రత 42దాటితే కార్ల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే రేడియేటర్ ఏసీలలో సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గ్యాస్ కిట్‌ద్వారా నడిచే వాహనాల్లో అయితే కిట్‌పై తెల్లని వస్త్రం లేదా గోనెసంచి కప్పటం ఉత్తమం. గ్యాస్ లీకేజీ ఉంటే వేసవిలో మరింత జాగ్రత్తగా ఉండాలి. కార్లలో కూలెంట్ స్థాయిని సరిచూసుకోవాలి. లేదుంటే రేడియేటర్ చుట్టుపక్కల వ్యర్థాలు ఉంటే మంటలు వచ్చి వహనాలు కాలిపోయే ప్రమాదముంది.

**కనీస జాగ్రత్తలు తప్పనిసరి..** వేసవిలో వాహనచోదకులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచింది. కార్లలో వైరింగ్ లోపాలు వల్లనే ఎండవేడిమికి నిప్పురాజేసుకుని చెలరేగి కాలిపోతున్న సంఘటనలు ఇటీవల చాలాచూశాం. వాహనం ఇంజన్ స్థాయి మంచి వేడి పెరిగేలా నడపటం కూడా ఇందుకు దారి తీస్తుంది. వేసవిలో ద్విచక్రవాహనాలు 50.కి.మీ వేగానికి మించ కుండా.. కార్లయితే 100కి.మీ వేగం లోపలే ఉండేలా నడపటం ఉత్తమం.

## దాడులు పెరిగినా..
# తగ్గని అవినీతి

- ప్రభుత్వశాఖల్లో ఎసిబి దాడుల కలకలం
- అయినా కొందరు అధికారుల్లో మార్పు శూన్యం
- విద్యుత్, రెవెన్యూ, జిహెచ్‌ఎంసి కార్యాలయాల్లో జోరుగా లంచాలు
- తాజాగా ఏసీబికి చిక్కిన ఫీవర్ ఆసుపత్రి హెల్త్ ఇన్‌స్పెక్టర్



హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త: గ్రేటర్‌లోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లోఅవినీతి రాజ్యమేలుతుంది. పైసలివ్వందే ఫైలు ముందుకు కదలడం లేదు. ఏసీబీకి వరుస దాడులు చేస్తున్నా అవినీతి అధికారుల చేష్టల్లో మార్పురావడం లేదు. అక్రమాలు అగడం లేదు. పెద్దఎత్తున దాడులు చేస్తే తప్ప అవినీతి అధికారుల్లో మార్పురాదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతుంది. ఆస్తి బదలాయింపు, నల్లాకనెక్షన్, పవర్ కనెక్షన్, ఆకరికి పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు వర్తించాలన్నా విచారణధికారులు చేతులు తపడాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు. అవినీతిలో మునిగితేలుతున్న అధికారులు చట్టానికి చిక్కకుండా వివిధ రూపాల్లో లంచాలు పొందుతున్నారు. ఏసీబి అధికారుల దాడుల పెరుగుతున్న కొద్దీ కొత్తదారులు వెతుకుంటున్నారు. అయితే అవేశాఖల్లో పనిచేస్తేన నచాలామంది అధికారులు,సిబ్బంది సొంత ఇంటికి నోచుకోని వారున్నారు నీతి నిజాయితీగా వృత్తే దైవంగా భావించే ఉద్యోగులపై కొందరు అవినీతి పరుల వల్ల మచ్చపడుతుంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఏసిబి దాడులు వేగవంతం చేసి అవినీతి అధికారులను పట్టుకుంటుంది. తాజాగా లంచం తీసుకుంటూ నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి హెల్త్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ ఏసిబి అధికారులకు రెడ్‌హాండెడ్‌గా పట్టుబడ్డారు. పొరుగు సేవల విభాగంలో స్వీపర్ పోస్టుకు హెల్త్‌ఇన్‌స్పెక్టర్ రూ.15వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధితులు ఏసిబి అధికారులను ఒప్రదించారు. ఈమేరకు శుక్రవారం బాధితుల నుంచి రూ.15వేలు లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అలాగే రెండురోజుల క్రితం మెయినాబాద్ బకారంలో విద్యుత్ శాఖ జూనియన్ లైన్‌మెన్ 5వేలు లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుబడ్డాడు. ఇలా నిత్యం వివిధ ప్రభుత్వశాఖలైన జిహెచ్‌ఎంసీ,వాటర్‌బోర్డ్, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ ,రిజిస్ట్రేషన్ ఇలా అనేకశాఖల్లో అవినీతి తాండవిస్తోంది.తమపనులు చేసిపెట్టాలని వెళ్లిన లబ్దిదారులు డబ్బులు ఇవ్వకుంటే సదరు దస్త్రంలో లేనిపోని కారణాలు చూపిస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు పెండింగ్‌లో పెట్టడం సర్వసాధారణంగా మారింది. పనులకోసం కార్యాలయాల చుట్టూ తిరిగి అలిసిపోయిన లబ్దిదారులు రాజీపడి విధిలేని పరిస్థితుల్లో ఎంతో కొంత ముట్టచెప్పి వారిపనులు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చేయి తడిపితే మాత్రం అవసరమై ధ్రువపత్రాలు ఉన్నా లేకున్నా పనులు చకచకా చేసిపెడుతున్నారు. వేలకు వేల రూపాయలు వేతనాలు రూపంలో పొందుతున్న అధికారుల దిగజారుడుతనం వల్ల సామాన్యులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.

**సంప్రదిస్తేనే..** అవినీతి నిరోధక శాఖ (ఏసీబి) రెండు రకాల కేసులు నమోదు చేస్తుంది. అధికారులు ఎవరైనా పనులు చేయటానికి లంచాలు అడుగుతున్నట్లు బాధితులు ఫిర్యాదు చేస్తే డబ్బులు అందించేటప్పుడు వలపన్ని అధికారులను పట్టుకుంటారు. రెండోది..ఆదాయానికి మించి ఆస్తులున్న వ్యాపారులు,అధికారులను సైతం,ఇళ్లు,వారి వ్యాపార కేంద్రాలపై దాడులు చేసి పట్టుకుంటారు. అయితే బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు అక్కడక్కడ లంచావతారులను పట్టుకుంటున్న అధికారులు ఆదాయానికి మించి ఆస్తులున్నవారిపై దృష్టి సారించడం లేదు. ఇలాంటి వారిపై రహస్యంగా విచారణ జరిపి పట్టుకోవాల్సి ఉండగా ఇలాంటి కేసుల విషయంలో ఆసక్తి కనబరచడం లేదు. ప్రలు ప్రభుత్వశాఖల్లో లంచాలు పెరుగుతున్నా కేసులు మాత్రం పెరగటం లేదు. ఏసీబికి దొరికిన అధికారులు ఏదోఒక రాజకీయ నాయకుడి అండతో కొంతకాలంపాటు దూరప్రాంతాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేయించుకుని మళ్లీ యథావిధిగా కొనసాగుతున్నారనే అరోపణలు వినిపిస్తున్నాయి.

## చార్‌ధామ్ యాత్రకు ప్రత్యేక దుస్తులు



ఎగ్జిబిషన్‌లో యాత్రకు సంబంధించిన ప్రత్యేక దుస్తులు

చార్మినార్, మే 19 ప్రభాతవార్త : కేదర్ నాథ్, బద్రీనాథ్, యమున, గంగోత్రి యాత్రలను పురస్కరించుకుని యాత్రికులకు అక్కడ వాతావరణాన్ని తట్టుకునే విధంగా అవసరమైన దుస్తులను యాత్రికుల సౌకర్యార్థం పాతబస్తీ మదీనా సమీపంలోని మహ్మద్ క్యాప్‌మార్ట్‌లో తక్కువ ధరకు అంద జేస్తున్నామని మహ్మద్ క్యాప్ మార్ట్ యజమాని మహ్మద్ ఇలియాస్ బుఖారి తెలిపారు.యాత్రికులకు మప్లర్లు, శాలు వాలు, గ్లౌజులు, టీ షర్టులు ప్రత్యేకంగా రూపొందించిన దుస్తులతో కూడిన ఎగ్జిబిషన్ కొనసాగుతుందని, మంచి నాణ్యత కలిగిన దుస్తులను రూపొ ందించి వినియోగదారులకు అందుబాటులో ఉంచామని,ఈ అవకాశాన్ని యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలని మహ్మద్ ఇలియాస్ బుకారీ కోరారు.

## లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడిగా శ్రీనివాస్ నియామకం



శ్రీనివాస్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న భీమారావు

సైఫాబాద్, మే 19 ప్రభాతవార్త: రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా డా.ఎంఎస్ శ్రీనివాస్ నియమితులైనారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగాల భీమారావు ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా భీమారావు మాట్లాడుతూ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పార్టీ మరింతగా బలపడుతుందని అశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు మధుసూధనరావు కూడా పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసం బిఆర్‌ఎస్ పార్టీ అన్ని విధాల కృషి



ఎర్రగడ్డలో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

యూసుఫ్‌గూడ, మే 19, ప్రభాతవార్త : పేదల సంక్షేమం కోసం బిఆర్‌ఎస్ పార్టీ అన్ని విధాల కృషి చేస్తుందని హైదరాబాద్ జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు, జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. శుక్రవారం ఎర్రగడ్డ జనప్రియ పక్కన తాలార్ గ్రౌండ్‌లో రూ.2 కోట్ల వ్యయంతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ బస్తీల కాలనీలలో ప్రజా అవసరాలను తెలుసుకుని వారికి ఉపయోగపడే విధంగా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పేదవారు పెళ్ళిళ్ళు చేసుకోవాలంటే లక్షల రూపాయలతో ఫంక్షన్ హాల్‌కు ఖర్చులు అవుతున్నాయని ఆ భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌ను నిర్మించాలని నిదులు కేటాయించారని త్వరలోనే పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్ఐఎమ్ నాయకులు అన్వర్ సాదత్, ఎర్రగడ్డ కార్పోరేటర్ షాహిన్ బేగం, డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, ప్రధానకార్యదర్శి షరీఫ్ ఖురేషి, గంటా మల్లేష్, రసూల్, శ్రావణ్, సర్దార్, ముస్తాక్, రమేష్, ఆనంద్, జహంగీర్, కళ్యాణి, రజియా, రాణి, సుజాత, ఉష పాల్గొన్నారు.

## పాత పోలీసుస్టేషన్‌లో నూతన దోమలగూడ పిఎస్ ఏర్పాటు

చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో నూతన పోలీసుస్టేషన్‌ల వ్యవస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఏర్పాటైన దోమలగూడ పోలీసుస్టేషన్ ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. ఆర్టీసిక్రాస్ రోడ్సలోని చిక్కడపల్లి పాత పోలీసుస్టేషన్ భవనంలో దోమలగూడ పోలీసుస్టేషన్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గాంధీనగర్ డివిజన్ పరిధిలోనికి వచ్చే ఈ స్టేషన్ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ పోలీసుస్టేషన్‌కు కొత్త ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన డి.శ్రీనివాస్‌రెడ్డి శనివారం పదవీ బాధ్యతలను స్వీకరించబోతున్నారు. ఈమేరకు స్టేషన్‌లో అన్ని ఏర్పాట్లు చేశారు. సిబ్బంది కేటాయింపు, రిసెప్షన్, బ్యారక్‌ల ఏర్పాటు, ఎస్ఐ, ఎస్‌హెచ్‌ఓ గదుల కేటాయింపు పూర్తి అయ్యాయి. దోమలగూడ పోలీసుస్టేషన్ భవనంపై అంతస్తులో చిక్కడపల్లి పోలీసుసబ్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని యధావిధిగా కొనసాగుతుంది.

# జిహెచ్‌ఎంసి పరిధిలో 350 బస్తీ దవాఖానాలు

**హైదరాబాద్ జిల్లాలో మరో 14 మంజూరు**

**2వేల పడకల హాస్పిటల్‌గా నిమ్స్: మంత్రి తలసాని**

**బస్తీ దవాఖానలో 57 ఉచిత వైద్య పరీక్షలు: ఎమ్మెల్యే కాలేరు**



సుందర్‌నగర్‌లో బస్తీ దవాఖానాను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, చిత్రంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, మే 19 ప్రభాతవార్త : పేద ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే సిఎం కెసిఆర్ ఆలోచనల మేరకు ప్రభుత్వం బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసిందని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం అంబర్‌పేట నియోజకవర్గం,గోల్నాక డివిజన్ పరిధిలోని సుందర్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బిపి చెక్ చేయించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో వైద్యం ఎంతో ఖరీదైందని, మెరుగైన వైద్యం కోసం పేద ప్రజలు ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పేదలు అధికంగా నివసించే బస్తీలలోనే బస్తీ దవాఖానలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిహెచ్‌ఎంసి పరిధిలో 350 బస్తీ దావాఖానల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ జిల్లాకు నూతనంగా మరో 14 బస్తీ దవాఖానాలు మంజూరైనట్లు చెప్పారు. బస్తీ దవాఖానాలలోనే అన్నిరకాల వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉంచడం వలన ప్రధాన ప్రభుత్వ హాస్పిటల్స్‌లకు వెళ్లే వారి సంఖ్య గణనీయంగా తగ్గిందని, బస్తీ దవాఖానాల పనితీరుకు ఇదే నిదర్శనమని మంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వందల కోట్ల వ్యయంతో ప్రభుత్వ హాస్పిటల్స్‌ను కార్పొరేట్‌కు ధీటుగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అందుకే కరోనా సమయంలో గాంధీ హాస్పిటల్‌కు పేదలే కాకుండా ఆర్థికంగా స్థితిమంతులుగా ఉన్నవారు కూడా వైద్యం కోసం వచ్చారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా హారీష్‌రావు బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ హాస్పిటల్స్‌లో సిటీ స్కాన్, ఎమ్మారై, క్యాత్ ల్యాబ్ వంటి అత్యాధునిక పరికరాలను సమకూర్చి వేలాది రూపాయల విలువైన టెస్ట్‌లను ఉచితంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. నిమ్స్ హాస్పిటల్‌ను 2వేల పడకల హాస్పిటల్‌గా అభివృద్ధి చేసే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎల్బీనగర్ కొత్తపేట, ఎర్రగడ్డ, అల్వాల్ ప్రాంతాల్లో ప్రభుత్వ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చేపట్టడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యలతో రానున్న రోజుల్లో హైదరాబాద్ మెడికల్ హాబ్‌గా అభివృద్ధి చెందబోతుందని చెప్పారు.

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి హారీష్‌రావుల చొరవతో బస్తీ దవాఖానాలు అత్యంత వేగంగా అందుబాటులోకి వచ్చాయంటూ ధన్యవాదాలు తెలిపారు. ఈ బస్తీ దవాఖానలో ఒక డాక్టర్, ఒక స్టాఫ్ నర్స్ అందుబాటులో ఉంటారని చెప్పారు. ఇక్కడ ఓపి ప్రాథమిక రోగ నిర్ధారణ పరీక్షలు, గర్భిణీలు, బాలింతలకు పరీక్షలు, టీకాలు వేయడం, కుటుంబ నియంత్రణ కౌన్సెలింగ్, రక్తహీనత, షుగర్, బిపి, క్యాన్సర్ పరీక్షలు తదితర 57 రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో మరిన్ని బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్, డాక్టర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌బ్రిడ్జ్ కింద పార్కింగ్ స్థలం ఏర్పాటుపై చర్యలు తీసుకుంటాం

**అదనపు ట్రాఫిక్ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు**



నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ సుదీర్‌బాబుకు వినతిపత్రం అందిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్‌రోడ్స్ నుంచి అశోక్‌నగర్ వరకు ఉన్న వ్యాపారస్తుల దుఖానాలు, స్థానికులకు స్టీల్‌బ్రిడ్జ్ నిర్మాణం అనంతరం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ సుదీర్‌బాబు అన్నారు. శుక్రవారం గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, నగర బిజెపి నేత ఎ.వినయకుమార్‌లు సుదీర్‌బాబును కలిసి స్టీల్‌బ్రిడ్జ్ క్రింద పార్కింగ్ స్థలం కోసం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ ప్రాంతవాసులకు మరోచోట పార్కింగ్ చోట పార్కింగ్ ఏర్పాటు చేసే అవకాశం లేదని, బ్రిడ్జ్ పూర్తి అయిన తర్వాత పిల్లర్ల మధ్యలో వ్యాపారస్తులకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని, లేకుంటే రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతాయని అదనపు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.

## చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా సతీష్

చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త: చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ కొత్త ఇన్‌స్పెక్టర్‌గా ఎ.సతీష్‌ను నియమిస్తూ నగర పోలీసు కమిషనర్ సీవీ.ఆనంద్ ఉత్త ర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నానునాయక్‌ను కాతాపత్తర్ పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. 2004 బ్యాచ్‌కు చెందిన సతీష్ మొదటి మారెడ్‌పల్లి ఎస్ఐగా అక్కడి నుంచి నిజామాబాద్ జిల్లాలో నగర టూ టౌన్ ఎస్ఐగా కామారెడ్డి, చౌటుప్పల్ రూరల్, మీర్‌చౌక్, సైబర్‌క్రైంలో విధులు నిర్వహించిన అనంతరం సిఐగా పదో న్నతిపై అప్జల్‌గంజ్ డిఐగా బదిలీ అయ్యారు. ప్రస్తుతం బదిలీల్లోభాగంగా చిక్క డపల్లి ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌కు బదిలీ అయ్యారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్క రించడానికి ప్రత్యేక దృష్టిని సారిస్తారన్నారు.

## ప్రయాణికుల్లో భద్రత విశ్వాసం పెంచేందుకు ఆర్‌పీఎఫ్ రైల్వే ట్రాక్‌పై పెట్రోలింగ్



డబీర్‌పూరా, ఉప్పుగూడ రైల్వే ట్రాక్‌పై ట్రాక్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఆర్‌పీఎఫ్ అధికారులు

మెట్టుగూడ, మే 19 ప్రభాత వార్త: రైల్వే ప్రయాణికుల్లో భద్రత, భద్రతపై విస్వాసం పెంచేందుకు ఆర్‌పీఎఫ్ పోలీసు అధికారులు, సిబ్బంది శుక్రవారం నగరంలోని డబీర్‌పూరా ఉప్పుగూడ రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్‌పై పెట్రోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాచిగూడ ఆర్‌పీఎఫ్ ఇన్స్ పెక్టర్ ధర్మేంద్రకుమార్, ఎస్సై మ నోజ్, ఏఎస్సై ధర్మారావుతో పాటు 15 మంది సిబ్బంది రైల్వే ట్రాక్‌పై నడుచుకుంటూ వెళ్లుతూ స్థానికులతో మాట్లాడారు. రాళ్లదాడి, రైల్వే ఆస్తులను అతిక్రమిస్తే జరిగే శిక్షణలపై, పట్టాలపై చెత్తాచెదారం వేయవద్దని సూచిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్ పెక్టర్ ధర్మేంద్రకుమార్ మాట్లాడుతూ రైల్వే ట్రాక్‌లపై సంఘ వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని నిభందనలు అతిక్రమించిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రయాణికులకు భద్రతపై విస్వాసం పెంపొందించేందుకు ట్రాక్ పెట్రోలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తరుచు నిర్వహిస్తామని ఇన్స్ పెక్టర్ పేర్కొన్నారు.

## పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు శతజయంతి

చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త: రాగరాగిణి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు శతజయంతి సందర్భంగా ప్రముఖ నాటక, టీవీ నటులు కోట శంకరరావుకు ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి.రమణకుమారి, ఎం.వి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా పద్మరాజు హాజరుకాగా సభకు , సువర్చల ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత, పూర్వ దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజర్ సి.రామకృష్ణ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా కళాభిమాని వి.శైలజ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'జగదేకవీరుని జయగీతాలు' పేరుతో ఎన్టీఆర్ నటించిన చిత్రగీత విభావరిలో గాయనీ గాయకులు ఎం.వి.రమణకుమారి నేతృత్వంలో శశికాంతి, దినకరరావు, విజయకుమార్, అంబాదాస్ తదితరులు అద్భుతంగా గానం చేశారు.

## ఖైరతాబాద్‌లో సమ్మర్ క్యాంప్

ఖైరతాబాద్, మే 19 ప్రభాతవార్త: ఖైరతాబాద్ ప్రాంతంలోని ఓల్డ్ సిఐబి క్వాటర్స్, చింతల్ బస్తీ తదితర ప్రాంతాలలో యువతకు, ముఖ్యంగా చిన్నారులైన విద్యార్థులకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తోంది. సమ్మర్ క్యాంపులో భాగంగా కబడ్డీ, కోకో, క్యారమ్స్, వాలీబాల్, క్రికెట్ తదితర ఆటలు కల్పిస్తోంది. తెల్లవారుజాము, ఉదయం, సాయంకాలం వంటి సమయాల్లో సమ్మర్ క్యాంపు జరుగుతున్నట్లుగా బ్రైట్ వెల్ఫ్ అసోసియేషన్, పలువురు బల్దియా స్పోర్ట్స్‌కు చెందిన ప్రతినిధులు సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరు క్రీడారంగంలో రాణించాలన్నదే తమ దృక్పథమని వారంటున్నారు. చిన్నారులు, యువత భవిష్యత్తు మార్గంకోసం ఇప్పటినుండే క్రీడారంగంలోని పలు విభాగాలను ఎంచుకోవాల్సిన అవసరం ఉందని కోచర్లు కొందరు చెబుతున్నారు. అస్సలే ఎండలు మండిపోతున్న తరుణంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పలు జాగ్రత్తలు తీసుకుని ఉదయం, సాయంకాలం సమయాల్లో స్పోర్ట్స్ నిర్వహిస్తున్నామన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : కొంతం దీపిక



రెజిమెంటల్ బజార్‌లో ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట, మే 19 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. శుక్రవారం రెజిమెంటల్ బజార్, చీపురు బస్తీ, గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఆమె పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొంతం నరేశ్, వీరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి : శ్రీగణేష్



బోయిన్‌పల్లి కట్టమైసమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న శ్రీగణేష్ బిఆర్ఎస్ నేతలు పాండు యాదవ్ తదితరులు

కంటోన్మెంట్, మే 19 ప్రభాతవార్త: అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని, మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలని కంటోన్మెంట్ బిఆర్ఎస్ నేతలు ఎన్.శ్రీగణేష్, పాండు యాదవ్‌లు తెలిపారు. అమావాస్యను పురస్కరించుకొని శుక్రవారం కంటోన్మెంట్ 1వ వార్డు చిన్నతోకట్టలోని కట్టమైసమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఆలయ నిర్వాహకులు జాజుల క్రాంతి, సాయి, విఠల్‌రావ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు సాయి, శరత్,పవన, విక్కీ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

నిజాంపేట్,మే19 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన సుమారు 781 మందికి రూ.7.81కోట్ల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం షాపూర్‌నగర్ ఎం.జె గార్డెన్‌లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మంగళకరమైన కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకంతో పేదింటి ఆడపిల్లలకు రూ.1,00,116 కానుకగా సీఎం కేసీఆర్ అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, ఎమ్మార్వోలు డిప్యూటీ ఎమ్మార్వోలు, నిజాంపేట్ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన




రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న రవాణాశాఖ అధికారులు

పేట్‌బషీరాబాద్, మే19 ప్రభాతవార్త: రోడ్డు భద్రతా వారోత్సవాల్లో వాహనదారులందరు భాగస్వాములు కావాలని మేడ్చల్ జిల్లా రవాణా శాఖ అధికారి కిషన్ నాయక్ అన్నారు. శుక్రవారం పేట్‌బషీరాబాద్‌లోని ఆర్టీఓ కార్యాలయంలో వాహనదారులకు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల డ్రైవర్లు, క్లీనర్లు, పాఠశాలల యాజమాన్యాలకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. అదే విధంగా అతి వేగంగా వాహనాలు నడపరాదని, ప్రమాదం జరిగితే కుటుంబం చిన్నాభిన్నం అవుతుందని, మీ భద్రత విషయం పై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతారని, వారు మీ క్షేమం కోసం పదే పదే ఆలోచిస్తుంటారనే విషయం గుర్తుంచుకొని వాహనాలు నడపాలన్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రవాణాశాఖ అధికారి ప్రతాప్ రాజ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### 24లోపు రేవంత్ రెడ్డి గొల్లకురుమలకు క్షమాపణ

## చెప్పకపోతే గాంధీ భవన్ ముట్టడి: ఒయు జేఏసీ



ఒయూలో మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

తార్నాక, మే 19 ప్రభాతవార్త: మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను, గొల్లకురుమలను, కుల వృత్తిని హేళన చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఈ నెల 24 లోపు రేవంత్‌రెడ్డి గొల్లకురుమలకు క్షమాపణ చెప్పకపోతే గాంధీ భవన్ ముట్టడిస్తామని ఓ.యూ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓ.యూలో ఏర్పాటు చేసిన సమావేశంలో టిజీవీపీ రాష్ట్ర అధ్యక్షులు, యాదవ విద్యార్థి సంఘం అధ్యక్షులు నక్క శ్రీశైలం యాదవ్, ఓ.యూ జేఏసీ చైర్మన్ కావటి సతీష్ యాదవ్, జేఏసీ అధ్యక్షులు పోగుల చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ యాదవ సామాజికి వర్గానికి చెందిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హేళన చేస్తూ మాట్లాడటం రేవంత్ రెడ్డి అహంకారపూరిత వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లిన రేవంత్‌రెడ్డి తలసానిపై మాట్లేడే అర్హత లేదన్నారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గొల్లకురుమలు తీవ్రంగా మండిపడుతున్నారని పేర్కొన్నారు. అగ్రకుల భవాజాలాన్ని విడనాడాలని సూచించారు. యాదవ కుల వృత్తులను కించపరుస్తూ మాట్లాడితే సహించేది లేదన్నారు. తలసానిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపన చెప్పకుంటే రాష్ట్రంలో ఎక్కడ తిరుగనీయకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తలసాని యువసేనా అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ రెముడాల, బీఆర్ఎస్వీ కార్యదర్శి బొల్లు నాగరాజు యాదవ్, షేర్ రమణ్, ఓ.యూ జేఏసీ నాయకులు రామకృష్ణ, అవినాష్, నాగేందర్ రావు, నాగేష్, పవన్‌రావు, శ్రావణ్, అంజనా చారి, క్రాంతితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ శతజయంతి.. ఆడపడుచులకు ఆత్మీయ గౌరవ పురస్కారాలు

**ఎన్టీఆర్ విశ్వవిఖ్యాత నటుడేకాదు గొప్పరాజకీయవేత్త : జస్టిస్ నేరెళ్ల మలయాద్రి**

నాంపల్లి, మే 19 ప్రభాతవార్త : తెలుగు చలన చిత్రరంగంలో ఎన్టీఆర్ తిరుగులేని విశ్వవిఖ్యాత నటసార్వభౌముడని, ఆయనకు ఆయనేసాటని, అంతేకాక ప్రజలే దేవుళ్లని భావించి ఎన్నో సేవలందించి వారి హృదయాల్లో నిలిచిపోయిన గొప్ప రాజకీయవేత్తని జస్టిస్ నేరెళ్ల మలయాద్రి కొనియాడారు. అలాంటి మహానుభావుడి శతజయంతిని పురస్కరించుకొని తెలుగింటి ఆడపడుచులను ఆత్మీయ గౌరవ పురస్కారాలతో సత్కరించడం మంచి సంప్రదాయమని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు భారతీ కమలాకర్‌ను ఎంతగానో ప్రశంసించారు. ప్రముఖ సాంఘిక-సాహిత్య-సాంస్కృతిక-ఆధ్యాత్మిక సేవా సంస్థలు కమలాకర చారిటబుల్ ట్రస్టు, కమలాకర లలిత కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు శతజయంతి సంభరంలో భాగంగా ప్రముఖ ఆడపడుచులకు ఆత్మీయ గౌరవ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం డా. ఎస్.ఆవులప్ప సభాధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ నేరెళ్ల మలయాద్రి విశిష్ట అతిథులు డా. వి.ఎస్.ధనశ్రీనాయుడు, డా. కె.వి.కృష్ణకుమారి, వనజా ఉదయ్, చింతలపూడి త్రినాథరావు, ఏసిపి రామదాస్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు భారతీ కమలాకర్ తదితరులతో కలిసి సంగీతరత్న డా. శోభరాజు, నాట్యరత్న నిర్మలా ప్రభాకర్, సాహిత్యరత్న శ్రీదేవి, సేవారత్న ఆచార్య ఎం.సులోచన, సామాజిక సేవారత్న టి.స్వర్ణలతలను ఘనంగా సత్కరించి ఎన్టీఆర్ ఆత్మీయ గౌరవ పురస్కారాలను ప్రదానంచేసి ఎంతగానో అభినందించి ప్రసంగించారు. సభకుముందు మేఘన, శిష్యబృందంచే ప్రదర్శింపబడిన కూచిపూడి నృత్యం ఆహుతులను ఎంతగానో అలరించింది.

## జిల్లా యాదవ అధ్యక్షుడిగా దూదిమెట్ల సోమేష్‌యాదవ్ నియామకం



సోమేష్ యాదవ్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న బద్దుల బాబురావు

పేట్‌బషీరాబాద్,మే19 ప్రభాతవార్త: మేడ్చల్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడిగా కుత్బుల్లాపూర్‌కు చెందిన దూదిమెట్ల సోమేష్‌యాదవ్‌ను రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు బద్దుల బాబురావు శుక్రవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియమించి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమేష్‌యాదవ్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ఈ పదవికి ఎంపిక చేసినందుకు అధ్యక్ష, కార్యదర్శులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా తెలంగాణ యాదవ కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించేందుకు త్రికరణ శుద్ధితో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జే.కే.శేఖర్‌యాదవ్, కృష్ణయాదవ్, నర్సింహాయాదవ్, రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ వైద్యానికి ప్రాధాన్యత

హైదరాబాద్, మే19,ప్రభాతవార్త: గతంలో కుటుంబవైద్యానికి ఎంతో ప్రాముఖ్యత ఉండేదని కుటుంలోని సభ్యులందరి పట్ల ఆవైద్యుడికి పూర్తి అవగాహన ఉండేదని సీనియర్ వైద్యులు డా.సృజన్‌కుమార్ తెలిపారు.ఈమేరకు శుక్రవారం వరల్డ్ ఫ్యామిలీడాక్టర్ డే సందర్భంగా ఆస్టర్‌ప్రైమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా శివారు ప్రాంతాల్లో క్లినిక్‌లు నిర్వహిస్తున్న పలువురు వైద్యులను సన్మానించారు. వారందరికీ వైద్యరంగంలో అందుబాటులోకి వస్తున్న పలు ఆధునిక చికిత్సలు, పరీక్షలువంటివి వివరించారు. ఫ్యామిలీ డాక్టర్లు వైద్యరంగానికి గుండెకాయలాంటివారన్నారు.

### గురు మహారాజ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## 21న వాక్, జ్యోతిర్‌యోగా విధానాలపై సెమినార్



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సాయిశ్రీనివాస్,మల్యాద్రి, సంజయ్ తదితరులు

హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త: గురు మహారాజ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాక్, జ్యోతిర్‌యోగా విధానాలపై ఈనెల 21 తెలంగాణ సారస్వత పరిషత్‌లో సదస్సును నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ సాయి శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రిటైర్డ్ జడ్జి ఎన్.మల్యాద్రి ,సంజయ్ విద్యాలతో కలిసి సెమినార్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈసెమినార్‌కు ముఖ్యఅతిధిగా విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరవుతారని తెలిపారు. వాక్ యోగా , ఎంతో విశిష్టమైందని తెలివి తేటలతోపాటు ,జ్ఞాపకశక్తి పెరిగి ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. ప్రధానంగా పోటీపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తుందన్నారు. జ్యోతిర్‌యోగా ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను ముందస్తుగా గుర్తించి ఉపశమనం పొందవచ్చునన్నారు. ఈసమావేశంలో మిర్యాల రాజేష్, బి.శ్రీనివాస్, సిహెచ్‌నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అజయ్ అగర్వాల్‌కు భారత్ గౌరవ్ అవార్డు

హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త: నేషనల్ ఛాంబర్‌ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ వైస్ చైర్మన్ ,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ హెడ్ నగరానికి చెందిన డాక్టర్ అజయ్‌అగర్వాల్‌కు అత్యంత ప్రతిష్టాత్మకమైన "భారత్ గౌరవ్ "అవార్డు లభించింది. ఈమేరకు లండన్‌లోని బ్రిటీష్ పార్లమెంట్‌లో వివిధ దేశాల నుంచి హాజరైన ప్రముఖ సమక్షంలో లండన్‌మేయర్ సునీల్ చోప్రా చేతుల మీదుగా ఈఅవార్డు అందుకున్నారు. పబ్లిక్ రిలేషన్స్ అండ్ సోషల్ సర్వీసెస్‌రంగంలో సమాజానికి చేసిన కృషికి గుర్తింపుగా ఈఅవార్డు అందుకున్నారు.ఈకార్యక్రమంలో లండన్ మేయర్‌తోపాటు యునైటెడ్ కింగ్‌డమ్‌లో 5సార్లు సిట్టింగ్ ఎంపిగా ఉన్న డాక్టర్ వీరేంద్రవర్మ , హౌజ్ ఆఫ్ లార్డ్స్ చైర్మన్ బారోనెస్ వర్మ ,యువ సంస్కృతి వ్యవస్థాపకులు సురేష్ మిశ్రా కలిసి అగర్వాల్‌కు, సర్టిఫికేట్,గోల్డ్‌మెడల్, శాలువాతో సత్కరించి అవార్డును అందజేశారు.



కాంట్రాక్టర్లతో మాట్లాడుతున్న మున్సిపల్ అధికారి

## ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

కొంపల్లి, మే 19 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం అధికారులు, కాంట్రాక్టర్లతో మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వర్షాకాలంలో సంభవించే వరద నీటి సమస్యల,ఓపెన్ నాలాలు, డ్రైనేజీ తదితర సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, డిప్యూటీ ఇంజనీరు చిరంజీవులు, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్, మేనేజర్ శ్రీనివాస్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ఉచితంగా ఇంటర్, డిగ్రీ, పిజి విద్య



ఉచితంగా ఇంటర్,డిగ్రీ విద్యను అందించేందుకు ధరఖాస్తు ఫారాలను అందచేస్తున్న జి.జి.ఎఫ్.వై.చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్

గోషామహల్, మే 19 ప్రభాతవార్త: గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోషామహల్ నియోజకవర్గం విదార్థినీ విద్యార్థులకు ఉచితంగా ఇంటర్,డిగ్రీ,పిజి విద్యను అందించేందుకు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ విద్యార్థినులకు దరఖాస్తు ఫారాలను అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని విద్యార్థిని విద్యార్థులకు రెండవ దఫా ధరఖాస్తులను అందచేసినట్లు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ అవకాశాన్ని ఉపయోగించుకునే విధంగా చూడాలన్నారు.

## అమావాస్య రోజు భవన నిర్మాణ కార్మికులు పనులు బందు చేయాలి



హెచ్‌ఎఫ్‌నగర్‌లో భవన నిర్మాణ కార్మికుల కార్యాలయం వద్ద గుర్తింపు కార్డులు అందజేస్తున్న అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అహ్మద్

యూసుఫ్‌గూడ, మే 19, ప్రభాతవార్త : అమావాస్య రోజున విధిగా భవన నిర్మాణ కార్మికులు పనులు బంద్ చేయాలని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రిగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు రాష్ట్ర కమిటి ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ్మద్ అహ్మద్ అన్నారు. శుక్రవారం అమావాస్య సందర్భంగా హెచ్‌ఎఫ్‌నగర్ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దాదాపు 12వవేల మంది వరకు కార్మికులు ఉన్నారని తమకు కార్యాలయం కోసం స్థలం కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్ స్థానిక కార్పోరేటర్ సిఎన్‌రెడ్డిలను కోరామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో చైర్మన్ యాదగిరి, సయ్యద్‌ఫారుక్, కొలన్ క్రిష్ణ, రాజుగౌడ్, బంగారి, ముజీబ్, రమేష్ నాయక్, శివాజి, రవి, కోటీ, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు పాలిటిక్స్‌పై అవగాహన ఉండాలి : మన్నె క్రిషాంక్

కంటోన్మెంట్, మే 19 ప్రభాతవార్త: హోటళ్లలో, ప్రధాన చౌరస్తాలలో ప్రజల అభిప్రాయాలు ఎంతో ముఖ్యమైనవని, అందు వల్ల వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నెక్రిషాంక్ తెలిపారు. గురువారం రాత్రి బోయిన్‌పల్లిలోని ఛాయ్ అడ్డా వద్ద విద్యావంతులు, ఐటీ కంపెనీలో పనిచేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో కేఫ్ పాలిటిక్స్- యువతకు చర్చా వేదిత అనే అంశంపై యువకులతో చర్చించారు. రాజకీయాల నుంచి ప్రాంతాలను పీడిస్తున్న పౌర సమస్యలు,వివిధ అంశాలపై చర్చించారు. వివిధ అంశాలపై యువకులు మాట్లాడడం, చర్చించుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా యువకులతో ఛాయ్, బిస్కెట్లు తింటూ చర్చించారు.

## మహనీయుల అశయాల సాధన కోసం కృషి చేయాలి

సైఫాబాద్, మే 19 ప్రభాతవార్త: దేశం కోసం ఎంతో కృషి చేసిన మహనీయుల అశయాల సాధన కోసం నేటి రాజకీయ నాయకులు కృషి చేయాలని లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు కోరారు. దేశం కోసం పుచ్చపల్లి సుందరయ్య, ఆంధ్రకేసరి టంగుటూరి అంజయ్య, నీలం సంజీవరెడ్డి వంటి ఎందరో మహానుభావులు కృషి చేశారని వారి అశయాలను అమలు చేసినప్పుడే నిజమైన నివాళులు అర్పించినట్లవుతుందన్నారు. శుక్రవారం నీలం సంజీవరెడ్డి జయంతి కార్యక్రమం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు ఆయన పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దేశం ఒకవైపు అభివృద్ధి చెందుతూనే మరొకవైపు దోపిడీకి గురవుతున్నదని, ఈ దోపిడీని అరికట్టవలసిన బాధ్యత నాయకులపైన ఉందన్నారు. దోపిడీ అంతంతోనే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు.

## రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు హర్షం

హైదరాబాద్, మే 19 ప్రభాతవార్త: అగ్రవర్ణ పేదలకు కల్పించిన పది శాతం రిజర్వేషన్‌లను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను ఏ శక్తులు అడ్డుకోలేవని స్పష్టమయిందని ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి చెప్పారు. విద్యా, ఉద్యోగ రంగాలలో ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాలకు కల్పించిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను పున :సమీక్ష జరపాలన్న పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేయడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో అగ్రవర్ణ పేదల రిజర్వేషన్‌లకు రాబోయే రోజుల్లో ఏలాంటి ఇబ్బందులు తలెత్తవని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోర్టు తీర్పును పరిగణంలోకి తీసుకుని రిజర్వేషన్‌లను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక వివక్షతోపాటు ఆర్థిక వివక్ష కొనసాగుతున్న నేపథ్యంలో 103వ రాజ్యాంగ సవరణ ద్వారా అమలు చేయబడ్డ ఈ రిజర్వేషన్‌లను అడ్డుకునేందుకు కొన్ని శక్తులు కుట్ర పన్నడం తగదన్నారు.

## ఆటో రిక్షా యూనియన్ నూతన కార్యవర్గం

సైఫాబాద్, మే 19 ప్రభాతవార్త: తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ (ఎఐటియుసి) హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కొంరేల్లి బాబు నియమితులైనారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన జిల్లా నిర్మాణ మహాసభలో కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బైరగోని రాజుగౌడ్, ఉపాధ్యక్షులుగా జె.రాములు, కె.రవి, కృష్ణమూర్తి, నాగిరెడ్డి, మనోజ్, ఎండి ఖాజా, ప్రధాన కార్యదర్శి సి.హెచ్.జంగయ్య , సహాయ కార్యదర్శులుగా ఎస్‌కె లతీఫ్, సంయుక్త కార్యదర్శులుగా జె.శ్యామ్‌లాల్‌నాయక్, రాజు, కోశాధికారిగా ఎం.డి.ఫరూఖ్ నియమితులైనారు. సలహాదారుగా ఎ.బిక్షపతియాదవ్, గౌరవ అధ్యక్షుడిగా ఎం.డి.ఒమర్‌ఖాన్ ఎన్నికైనారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలను నిర్వహిస్తామని యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## 23 నుంచి 28 వరకు అఖిలభారత యవ్వనస్తుల కూటములు

చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త: ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందిన గోల్కొండక్రాస్‌రోడ్స్‌లోని క్రైస్తవుల ఆరాధ్య మందిరం హెబ్రోన్‌లో 57వ అఖిలభారత యవ్వనస్తుల కూటములు-2023 కార్యక్రమాలను 23వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్వహించబోతున్నట్లు చర్చ్ చైర్మన్ జోసెఫ్ పి.కురియన్, ప్రధాన కార్యదర్శి బ్రదర్ పిటరాచారి వివరించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 15వేల మంది యువత ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, వారికి భోజన వసతి సదుపాయాలు ఏర్పాటు చేశామని, 'మీ దేవుడు సన్నిదిని కనబడుటకై సిద్దంపడ్డండి' పేరుతో జరిగే ఈ కార్యక్రమంలో పాటలు, బైబిల్ పఠనం, సాక్షాలు, ప్రియపూర్వక ఉపదేశాలు, సువార్త కూటములు జరుగుతాయన్నారు. ఆరు రోజుల పాటు ప్రతినిత్యం ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు జరుగుతాయని, ప్రతి రోజు ఉదయం 9 గంటలకు ఆరాధన ఉంటుందని అన్నారు. యువతలో దైవచింతన పెంపొందించడంతో పాటు సన్మార్గంలో పయనించేలా వారిని తీర్చిదిద్దే క్రమంలో గత 56 సంవత్సరాలుగా దైవసేవకులు బ్రదర్ భక్తసింగ్ స్థాపించిన ఈ చర్చ్‌లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఇది 57వ కూటమకుల కార్యక్రమం అని వివరించారు. ఈ కార్యక్రమాలకు చిక్కడపల్లి, ముషీరాబాద్ పోలీసులు, చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసులు, జిహెచ్‌ఎంసి, వాటర్‌బోర్డు, విద్యుత్తు శాఖ తమ పూర్తి సహకారాలను అందిచారన్నారు.

## సమాజ చైతన్య దీపికలు నగ్నముని చలం రచనలు

**ప్రముఖ రచయిత, సాహితీవేత్త నాళేశ్వరం శంకరం**



చలం చిత్రపటానికి పుష్పాంజలితో నివాళులర్పించిన నాళేశ్వరంశంకరం, మామిడిహరికృష్ణ తదితర వక్తలు

రవీంద్రభారతి, మే 19 ప్రభాతవార్త : నగ్నముని చలం రచనలు సమాజం, సమాజంలోని ప్రతీఒక్కరినీ ఎంతగానో చైతన్యపరిచే దీపికలుగా వెలుగొందాయని, అంతేకాక చలం తన రచనల్లో ప్రముఖంగా మహిళలను అద్భుతంగా చిత్రీకరించారని, తన జీవితాంతం మహిళల స్వాతంత్రం కోసం అహర్నిశలు తపించారని, వారిపై అనేక నవలలు, కథలను వ్రాసారని ప్రముఖ రచయిత, చలం భావన కన్వీనర్ నాళేశ్వరం శంకరం అన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో మానవసంబంధాలు నిర్వీర్యమవుతున్న సందర్భంలో చలం పుట్టినకాలం అటు భూస్వామ్య, ఇటు పెట్టుబడిదారి వ్యవస్థల మధ్యకాలంలో జన్మించగా ఇప్పుడు పెట్టుబడిదారి వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా పుంజుకుంటున్న సమయంలో ఆయను సమాజం వెలివేసింది... కుటుంబమూ ఆదరించలేదు... స్నేహబృందాలు మతతత్వంగా మారిపోయారు.. అని ఆవేదన వ్యక్తంచేస్తూ అలాంటి దుస్థితిలో కూడా చలం జీవితాన్ని నిలుపుకొని రచనలకు అంకితం చేసుకున్నాడని, ఈనాటి రచయితలకు ఆయన జీవితం స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో, చలం భావన కన్వీనర్, ప్రముఖ రచయిత, సాహితీవేత్త నాళేశ్వరం శంకరం నిర్వహణలో రవీంద్రభారతి సమావేశ మందిరంలో జీవజలం చలం శీర్షికన నగ్నముని చలం స్మారకోపన్యాస సభలో శీల సుభద్రాదేవి, కొండేపూడి నిర్మల, ఘంటశాల నిర్మల, సజయ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ ముందుగా చలం చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించి చలం ఆత్మకథలోని కొన్ని భాగాలను చదివి వినిపించి విచ్చేసిన ఆహుతులకు ఆసక్తిని కలిగించారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం




ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

చార్మినార్, మే 19 ప్రభాతవార్త : బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతన్నదని తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు దీపాంకర్ పాల్ అన్నారు. రాష్ట్రంలోని కుల వృత్తులను నమ్ముకుని జీవిస్తున్న విశ్వ బ్రాహ్మణ, నాయి బ్రాహ్మణ,రజక్, కుమ్మరి, మేదరి వంటి కులస్థులను ఆదుకోవటానికి ప్రభుత్వం లక్ష రూపాయలు అంద జేయాలని,అదే విధంగా బిసి పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా ఘాన్సీ బజార్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు దీపాంకర్ పాల్,సీనియర్ బిఆర్ఎస్ నాయకురాలు మందిరా నస్కర్‌తో పాటు పలువురు నాయకులు కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా దీపాంకర్ పాల్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నదని తెలిపారు.బిఆర్ఎస్ నాయకులు జెబ్‌దేబ్,మానస,సనాతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పంచవృత్తిదారులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించడం పట్ల హర్షం

**'విశ్వకర్మ బంధు' పేరిట ఐదు లక్షలు చెల్లించాలి:సంఘం విజ్ఞప్తి**



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటాచారి

సైఫాబాద్, మే 19 ప్రభాతవార్త:పంచవృత్తి దారులైన కమ్మరి, వడ్రంగి, ఇత్తడి, శిల్పం, స్వర్ణకారుల జీవనం కొసం రాష్ట్ర క్యాబినేట్ ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తామని నిర్ణయిం తీసుకోవడం పట్ల తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు శుక్రవారం తమ ఆత్మగౌరవ భవనంలో సిఎం కెసిఆర్, రాష్ట్ర మంత్రులు కెటిఆర్, టి.హారీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగిందని సంఘం ప్రతినిధులు తెలిపారు. తమ సంఘీయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సహకరించిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారికి సంఘం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు డా. లాలుకోట వెంకటాచారి, అధ్యక్షుడు డా.వేములవాడ మదన్‌మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి తదితరులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తమ సంఘీయులు ప్రముఖ పాత్రను పోషించడం జరిగిందన్నారు. ప్రభుత్వం దళిత బంధు పేరటి పది లక్షల రూపాయలు చెల్లిస్తున్నదని అలాగే 'విశ్వకర్మ బంధు' పేరిటి ఒక్కొక్క కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు రెండు వేల రూపాయలు పెన్షన్ చెల్లించాలని, వర్క్‌షాప్‌కు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు వంద కోట్ల రూపాయలు కేటాయించి, సబ్సీడితో కూడిన రుణాలను పంపిణి చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రవీంద్రాచారి, శ్రీనివాసచారి, లక్ష్మి, డి.యశోద పాల్గొన్నారు.

## భద్రత మన భాధ్యత

### అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి శంకర్


అవగాహన సదస్సులో బజాజ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ అడ్మిన్ టీమ్

సంజీవరెడ్డి నగర్, మే 19, ప్రభాతవార్త : 7వ గ్లోబల్ రోడ్ సేఫ్టీ వీక్‌లో భాగంగా ఐపిఎస్‌లు సి.వి.ఆనంద్, జి.సుధీర్‌బాబుల ఆదేశాల మేరకు శుక్రవారం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి.శంకర్ రాజు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధలను విద్యార్థి దశనుండే అలవర్చుకోవాలన్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చునని తెలిపారు. ముఖ్యంగ ప్రయాణం చేసేటప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలని, కారు నడిపే సమయంలో సీట్‌బెల్టు ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడకూడదని తెలిపారు. వాహనాలు అతివేగంగా నడపడం ప్రమాదకరమని, రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలన్నారు. చిన్న చిన్న సమస్యలకు భయపడి ప్రాణాలు తీసుకోవద్దని, ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బజాజ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆఫీస్ అడ్మిన్ టీమ్ చంద్ర శరవనన్, సాయి షిరిడి మిశ్ర, వైనాలా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : జంపనప్రతాప్


1వ వార్డు బాపూజీ నగర్‌లో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్, మే 19 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం చాలా గొప్పదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. అమావాస్యను పురస్కరించుకొని శుక్రవారం కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్‌లోని శ్రీదేవీ నల్లపోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆకలి మంటలతో అలమటిస్తున్న పేద ప్రజలకు, అనాథలకు అన్నదానం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త మాలాద్రి, రఘుచరణ్, ఆలయ కమిటీ ప్రతినిధులు దుర్గయ్య, ప్రేమ్ ముదిరాజ్, అజిత్, శ్రీకాంత్, రామారావ్, నర్సింహ్మా, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జయనగర్ నల్లపోచమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జంపన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము గౌడ్, గోపి, శశిధర్‌గౌడ్, టింకూ గౌడ్ పాల్గొన్నారు.

## బీసీని ముఖ్యమంత్రిని చేస్తామనే పార్టీలకే బీసీలు మద్దుతు ఇవ్వాలి

### డా. గాలివినోద్‌కుమార్

తార్నాక, మే 19 ప్రభాతవార్త: బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పిన పార్టీలకు మాత్రమే బీసీలు మద్దుతు ఇవ్వాలని దక్షిణ భారత సమితి కన్వీనర్ ప్రొ. డా. గాలివినోద్‌కుమార్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు ప్రొ.గాలివినోద్‌కుమార్ శుక్రవారం ఒ.యూలో మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీ డిక్లరేషన్‌ల పేరుతో మరోసారి బీసీలను మోసం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. బహుజనుల కోసమే పుట్టిన పార్టీగా చెప్పుకుంటున్న బీఎస్పీ సైతం 70 సీట్లు ఇస్తామని గానీ సీఎం పదవి 52 శాతం ఉన్న జనాబా ఉన్నప్పటికి వారికి ఇవ్వము అనే రీతిలో ప్రకటనలు చేస్తున్నాయన్నారు. గత 10 సంవత్సరాలుగా ప్రధానిగా ఉన్న బీసీ ప్రధాని బీసీలకు కుల జనాభా గణన చేయడంగాని బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదన్నారు. బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ 52 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం రూ.5వేల కోట్లను మాత్రమే కేటాయించిందని కేవలం ముగ్గురిని మంత్రులను చేసిందన్నారు. ఒక్క పర్సెంటేజ్ లేని తన కుటుంబానికి ముఖ్యమంత్రితో పాటు మూడు ముఖ్య శాఖలను కేటాయిస్తూ మంత్రులను చేసిందని ఆరోపించారు. బీసీలు ఇప్పటికైనా గ్రహించి 2023లో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పిన పార్టీకే మద్దతు ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్ట పరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతా


ప్రసంగిస్తున్న సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త: సికింద్రాబాద్ జిల్లా పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని పూర్తిస్థాయిలో పటిష్టం చేస్తానని ఆ పార్టి నూతన జిల్లా అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్‌లో ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ కరపత్రాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఆ ఐదు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో సంప్రదింపులు జరిపాకే జరుగుతుందన్నారు. ప్రధానంగా పార్టీని పటిష్టం చేయడమే లక్ష్యమని, అందరిని కలుపుతూ ముందుకు సాగుతానని వెల్లడించారు. జూన్ రెండవ తేదీన రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ జరుగుతుందని, పోటీలలో ఎవరైనా పాల్గొనవచ్చుని, విజేతలకు ఆకర్షణఈయమైన బహుమతులు ఉంటాయన్నారు. నియోజకవర్గం స్థాయిలో ప్రథమ స్థానంలో వచ్చే మహిళకు ఎలక్ట్రిక్ స్కూటర్ అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలోమాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్, నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాశం అనీల్‌యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నేతలు గజ్జెల రుషికేశ్వర్, శీలం సత్యనారాయణ, అనీల్ యాదవ్, అభిషేక్ కెన్నడి, సంగపాక వెంకట్, మేడి సురేశ్, జయ, అంజియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి,మే 19 ప్రభాతవార్త : 111 జీవోను ఎత్తి వేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా శంషాబాద్ మండలం బిఆర్ఎస్ నాయకులు శు క్రవారం ఎమ్మెల్యే టిప్రకాష్ గౌడ్ నివాసం ఆవరణలో ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ 111 జీవోను ఎత్తివేస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం వల్ల రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని 84 గ్రామాల ప్రజలకు ఉపయోగం కలుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు గురించి నేతలు ఇంటింటికి వెళ్లి వివరించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్‌రెడ్డి, జడ్పీటిసీ నీరటి తన్విరాజ్ ముదిరాజ్,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,గణేష్ గుప్తా,మల్లేష్ ముదిరాజ్,చంద్రారెడ్డి,ప్రవీణ్ ముదిరాజ్,దుడాల వెంకటేష్ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బాగ్‌లింగంపల్లిలో ఫుట్‌పాత్‌పై నివసిస్తున్న వ్యక్తి హత్య

చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లిలో బండరాయితో మోది గుర్తు తెలియని వ్యక్తులు ఒకరిని హత్య చేసిన సంఘటన చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్‌కుమార్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. షాద్‌నగర్ మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్య(50) గత కొంతకాలంగా యాచకుడిగా చిక్కడపల్లి తదితర ప్రాంతాలలో ఉంటున్నాడు. ప్రస్తుతం లక్ష్మయ్య అంబేద్కర్ కళాశాల ప్రధానగేటు పక్కనున్న ఫుట్‌పాత్‌పై ఉంటున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున కొందరు వ్యక్తులు బండరాయితో బలంగా కొట్టి చంపి హత్యచేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ సంఘటనకు కారణాలు తెలియరాలేదు. ఇలాంటి సంఘటనే మూడు నెలల కింద చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఎదురుగా కకూడా జరగడం గమనార్హం. కాగా రాత్రిపూట వైట్‌నర్ సేవించి ఫుట్‌పాత్‌పైన నివసిస్తున్న యాచకుల సంఖ్య గణనీయంగా ఉందని పలువురు గుసగుసలుపోతున్నారు. ఈ హత్యకు గల కారణాలు యాచకుల మధ్య గొడవే కారణమని పోలీసులు భావిస్తున్నట్లు తెలిసిందది. ఇప్పటికే ఈ హత్యకు సంబంధించి పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చి నేరస్థుల్ని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టగా, హత్య జరిగిన ప్రదేశాన్ని జాగిలాలు, క్లూస్‌టీమ్ బృందం ఆధారాలను సేకరించింది. చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి సంఘటనాస్థలాన్ని సందర్శించి సమీక్షించారు. పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

## సిసి కెమెరాలు వల్ల ఎన్నో ఉపయోగాలు

### రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, మే 19 ప్రభాతవార్త : సిసి కెమెరాలు వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి అన్నారు.మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడ రాజీవ్‌గృహకల్ప ఫేజ్ రెండులో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను శు క్రవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి కెమెరాలు వల్ల నేరాలు సంఖ్య తగ్గుతున్నాయని తెలిపారు. రాజేంద్రనగర్ ఏసిపి గంగాధర్, మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ మధు,పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థికసాయం


ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న రామకృష్ణగౌడ్

మూసాపేట, మే 19, ప్రభాతవార్త : 124 డివిజన్ ఎల్లమ్మ బండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన మనోహార్, యశోదల కుమార్తె మానస వివాహానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ కుమారుడు దొడ్ల రామకృష్ణగౌడ్ శుక్రవారం 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం 124 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు వరలక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న సందర్భంగా రామకృష్ణగౌడ్ నాయకులతో కలిసి వరలక్ష్మీని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, చిన్నోళ్ళ శ్రీనివాస్, గుడ్ల శ్రీనివాస్, మల్లేష్, అర్వరవి, కటికరవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మైనంపల్లి ఆరోగ్యం కుదుటపడాలని కోరుతూ జహంగీర్ బాబా దర్గాలో ప్రార్థనలు


దర్గాలో బిఆర్ఎస్ నేతలు

అల్వాల్, మే 19 ప్రభాతవార్త: మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి ఆరోగ్యం త్వరగా కుదుట పడాలని కోరుతూ బిఆర్ఎస్ నేతలు జహంగీర్ బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మైనంపల్లి కాలికి ఇటీవల శస్త్ర చికిత్స జరిగింది. వైద్యులు సూచన మేరకు ఆయన ప్రస్తుతం పూర్తి స్థాయిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. అల్వాల్ డివిజన్ హరిజన బస్తీకి చెందిన నేతలు శుక్రవారం దర్గాను సందర్శించారు. ప్రత్యేక ప్రార్థనలులో పాల్గొన్న వారు చాధర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఉదయ్ మాజీ కౌన్సిలర్ సూర్యకిరణ్ నేతలు దేవేందర్, ప్రవీణ్, మదుసూధన్, సతీష్, శివ ప్రసాద్, వెంకట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్‌కార్డులు జారీ చేయాలి : నాగరాజు


అడ్డగుట్ట శ్రామిక భవన్‌లో మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన గౌరి నాగరాజు తదితరులు

అడ్డగుట్ట, మే 19 ప్రభాతవార్త: అడ్డగుట్టలోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శు క్రవారం శ్రామిక భవన్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆ సంఘం అధ్యక్షుడు గౌరి నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ కార్డులు, లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను ప్రభుత్వం అందజేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు అడ్డగుట్ట ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాకాల యాదగిరి, టి.శంకర్,బాల్‌రాజ్, రామ స్వామి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముషీరాబాద్‌లో సివరేజ్ అభివృద్ధి పనులు ప్రారంభం

చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త: ముషీరాబాద్ డివిజన్ జమిస్తాన్‌పూర్ పోస్‌ఆఫీస్ లేన్, మోరంబంద అరుణ సొసైటీలో రూ.4.50లక్షలతో సీవరేజ్ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్‌తో కలిసి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. పాల్గొన్నారు.

## ముగ్గురిపై బ్లేడ్‌తో దాడి చేసిన రౌడీషీటర్

గోషామహల్, మే 19 ప్రభాతవార్త: నాంపల్లిలోని దర్గాషాఖా మూష్ వద్ద ఓ రౌడీషీటర్ ముగ్గురిపై బ్లేడ్‌తో దాడి చేసిన సంఘటన హాబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.హాబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదాబాబు కథనం ప్రకారం.. రౌడీషీటర్ మోహిద్‌అలియాస్ అండారోటి స్నేహితులతో కలిసి మత్తులో ఉన్నాడు. అదే ప్రాంతం నుంచి పని ముగించుకుని ఇంటికి వస్తున్న లతీఫ్‌ను అడ్డగించి డబ్బులు అడిగాడు. డబ్బులు ఇవ్వకపోవడంతో బ్లేడ్‌తో దాడి చేశాడు.విషయం తెలుసుకున్న అక్కడికి వచ్చినజహుర్ చాతీపై,చేతిపై బ్లేడ్‌తో దాడి చేసినట్లు తెలిపారు.జహుర్ తండ్రి, సోదరిపై కూడా దాడికి పాల్పడ్డాడు. దాడికి గురైన బాధితులను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. హాబీబ్ నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


గోవులకు గడ్డివేస్తున్న తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త తదితరులు

## గోవులకు ఆహారం పంపిణీ

అఫ్జల్‌గంజ్, మే 19 ప్రభాతవార్త: అమావాస్యాన్ని పురస్కరించుకుని శుక్రవారం గోషా మహల్ నియోజకవర్గంలో ఉన్న గోశాలల్లో ఆవులకు భక్తులకు తమకు తొచ్చిన విధంగా ఆహారాన్ని అందచేశారు.పెద్దల అమావాస్యాన్ని పురస్కరించుకుని ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఇమ్లీబన్‌లోని గోశాలల్లో గోవులకు తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త గడ్డివేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ప్రతినిధులు శ్రీనివాస్‌గుప్త, రాజేందర్,నందకిషోర్ అగర్వాల్,మనోజ్ మొగాలిది,శ్రీనివాస్,అరుణ్‌సింగ్,ఎస్.కె.శర్మ,అశిష్‌రాధాశ్యామ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం


అభివృద్ధి పనులను ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌లు

బేగంబజార్,మే 19 ప్రభాతవార్త:ప్రజా సమ్యసలను పరిష్కరించేందుకు గాను ప్రజా ప్రతినిధి నిధులతో లక్షలాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కు మార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నాంపలిల్లోని ఏడుగుళ్ల పోచమ్మ టెంపుల్ వద్ద జరుగుతున్న సిసి రోడ్డు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల్లో ప్రభుత్వ సహాకారంతో అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, నరేందర్, మల్లేష్,సంజయ్,మురళీ,మాజీద్, దయానంద్, వాల్మీకి,సాయి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్,జిహెచ్ఎంసి కార్మికులు

అఫ్జల్‌గంజ్, మే19 ప్రభాతవార్త: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ముఖ్యంగా ప్రజలు కూడా జిహెచ్ఎంసి కార్మికులకు సహకరించాలని పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పురానాపూల్ డివిజన్ పరిధిలోని పర్యావరణ-హిత జీవనశైలిపై అవగాహన కార్యక్రమంపై జిహెచ్ఎంసి కార్మికులతో కలిసి కబుతర్‌ఖానా, చిన్నబజార్, హుస్సేనీ ఆలం తదితర ప్రాంతాలల్లో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ హాటావో, దేశ్‌కు బచావో అనే పిలుపుతో ప్రతి ఒకరు ముందువెళ్లాలన్నారు. జిహెచ్ఎంసి సానిటేషన్ టిమ్ అధికారి కునాల్‌రాజ్‌సక్సేనా,శ్రీనివాస్,మజ్లీస్ నాయకులు ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## మధురాచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని డివిజన్లలో చలివేంద్రాలను ప్రారంభిస్తాం: రాగిడి


నాచారం ప్రధాన రోడ్డులో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి

నాచారం, మే 19 ప్రభాతవార్త: మానవ సేవయే మాధవ సేవ అనే ఉద్దేశంతో మధురాచారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మధురా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ట్రస్ట్ ఆద్వర్యంలో గత 20 సంవత్సరాలుగా వివిద సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. మెడికల్ క్యాంపులు, కంటి ఆపరేషన్లు, మహిళల కోసం ఉచిత కంప్యూటర్ శిక్షణ, జాబ్‌మేళాలను ఏర్పాటు చేసి సేవలందిస్తున్నామని చెప్పారు. వేసవిలో పాదాచారుల దహర్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడల మల్లికార్జున్, ఆశు, పిజి.సుదర్శన్, పలకల నరసింహ్మారెడ్డి, మెహన్, రఘు, గొల్లూరి ప్రభాకర్, స్వామి, సాయి, రాకేష్, సాయిరెడ్డి, నరేష్, మహేష్, శ్రీకాంత్, తులసి, మధు, శ్రీరాం, లోకేష్, నాగరాజు, పలువురు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కారిస్తా : ఎమ్మెల్యే


మహిళలతో మాట్లాడుతున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మే 19 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గంలోని సంజయ్‌గాంధీనగర్, అంజయ్యనగర్‌లోని సమస్యలను పరిష్కారిస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హామీ ఇచ్చారు. శుక్రవారం ఆ బస్తీలలో క్షే త్రస్థాయిలో పాదయాత్ర చేపట్టారు. అక్కడి ప్రజలతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో బోరు వేయించాలని, షెడ్డు నిర్మాణం చేపట్టాలని, డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయించాలని, వీధుల్లో లైట్లు వెలగడం లేదని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. అలాగే గృహ లక్ష్మి పథకం తమకు అమలు జరిగేలా చూడాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయాలన్నింటిని విన్న ఎమ్మెల్యే పరిష్కారిస్తానని హామీ ఇచ్చి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పద్మభూషణ్ గురు డా. సరోజ వైద్యనాథన్‌చే ఉచిత అభినయ కొరియోగ్రఫీ శిక్షణా శిబిరం



శిక్షణా శిబిరంలో శిక్షణ పొందనున్న కళాకారులతో గురు సరోజా వైద్యనాథన్, విక్రమ్‌గౌడ్,

రవీంద్రభారతి, మే 19 ప్రభాతవార్త : డ్యాన్స్ ఇండియా, రిలయబుల్ ఎడ్యుకేషన్ సొసైటీ విశాఖపట్నం సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో పద్మభూషణ్ గురు డా. సరోజ వైద్యనాథన్ చేతులమీదుగా ఉచిత అభినయ, కొరియోగ్రఫీ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. భారతీయ శాస్త్రీయ నృత్యాల్లో ప్రఖ్యాతిగాంచిన భరతనాట్య మాస్ట్రో, ట్రయల్‌బ్లేజర్‌గా అసాధారణ ప్రదర్శనలతో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించి, ఈ ప్రాచీన కళారూపాన్ని పరిరక్షణ, ప్రచారమే ధ్యేయంగా తన జీవితాన్ని అంకితం చేస్తున్న తన అసమాన్య నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఈ శిక్షణా శిబిరంలో శిక్షణను పొందుతున్న 30మంది నాట్యకళాకారులకు ముందుగా త్యాగరాజ కీర్తన సొగసుగా మృదంగ తాళము అనే అంశానికి అభినయ విధానం, నృత్యపరికల్పన చేయాలో సవివరపరిచారు. అనంతరం వివిధ నాయికుల అనుభవం నవరస వినియోగం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత విక్రమ్‌గౌడ్, అంతర్జాతీయ లైటింగ్ డిజైనర్ సాయి వెంకటేష్, కిరణ్మయి బోనాల, మండ భారతి తదితరులు పాల్గొన్నారు.


నగరంలో జరిగిన ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, ZOHA JAMEEL W/O MOHAMMED MUJEEB UDDIN, R/O H NO. 10-4-771/353, N.G.Nagar, Madam Tank, Hyd-28, Need to add Surname,as "JAMEEL" and Given name as "ZOHA"

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ సం.13/E.E.14/GHMC/2023-24 తేది: 19.05.2023
పనిపేరు: డివిజన్-14, గోషామహల్, KZ, GHMC క్రింద సివిల్ ఇంజనీరింగ్ పనులు. అంచనా మొత్తం/ECV (రూ.లక్షలలో) : 214.00. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 20.05.2023 ఉ.3.00గం., 23.05.2023 మ.3.15గం. అధికారి పేరు మరియు చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-14, GHMC, 5వ అంతస్తు, ఆబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, ఆబిడ్స్, హైదరాబాద్ 9989930428. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.No.1965-PP/CL/Advt/1/2023-24 తేది: 19.05.2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-14, GHMC.

IN THE COURT OF THE HON'BL
1st SR. CIVIL JUDGE,
CITY CIVIL COURT
AT : HYDERABAD
OS No. 690 of 2018

Between :
**The State Bank of India**
Retail Assets Central Processing Centre-3 ...Plaintiff
And
**Mr. Rajmohan Reddy Reddem** ...Defendant

To
**Mr. Rajmohan Reddy Reddem,**
S/o. Reddem Venkata Rami Reddy
Age: 23 years, Occ : Pvt. Service,
R/o. Flat No.102, Road No.3B,
Laxmi Nagar Colony, Kothapet,
Hyderabad-500035.

**NOTICE**

The abovenamed plaintiff filed suit for Money Recovery against both of you for **Rs.4,69,761/-** (Rupees Four Lakhs Sixty Nine Thousand Seven Hundred and Sixty One only) before the Hon'ble Ist Sr. Civil Judge, City Civil Courts, at Hyderabad. The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted to **16-06-2023** for your appearance. You have to appear before Hon'ble 1st Sr. Civil Judge, City Civil Courts, at Hyderabad, at 10-30 AM or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.

*By order of the Hon'ble 1st Sr. Civil Judge, City Civil Courts, at Hyderabad*

**M.P. SANJAY**
**Advocate for the Plaintiff**
H.No. 31, Tarbund Bazar,
Tarbund, Secunderabad - 500 009
**Ph: 040-29558473, Cell: 8885625424**

IN THE COURT OF THE HON'BLE
PRL SENIOR CIVIL JUDGE MEDCHAL
MALKAJGIRI DISTRICT ::
AT MALKAJGIRI
I.A No 311 OF 2023
in
O.S.NO. 340 OF 2021

Between:
**Sri P. Basavaiah & another** ...Petitioners/Plaintiffs
AND
**Sri Gunda Chandraiah (Died as per Lrs) and Others** ...Respondents/Defendants

To
1. **Balamani,** W/o Chandraiah, Aged about 59 years, Occ: Housewife,
2. **Naveen,** S/o Chandraiah, Aged about 59 years, Occ: Business,
3. **Venkatesh,** S/o Chandraiah, Aged about 34 years, Occ: Business,
4. **Manjula,** D/o Chandraiah, Aged about 37 years, Occ: House wife,
5. **Bhavani,** D/o Chandraiah, Aged about 35 years, Occ: House Wife, 6. **Madhavi,** D/o Chandraiah, Aged about 33 years, Occ: House Wife, R/o H.No 2-2-64/7/1, Turabnagar, Amberpet, Hyderabad -
...Respondents/Defendant No.2 to 7

**NOTICE**

Please take notice that above name Petitioners/Plaintiffs have filed the I.A. No.311 of 2023 in O.S. No. 340 of 2021 under order VI rule 17 r/w rule 28 of C.R.P. against you i.e. the Respondents/Defendants 2 to 7 and the same is posted on 16.06.2023 for your appearance, therefore whoever are hereby directed to appear before the Hon'ble Court on 16.06.2023 at 10:30 a.m. either in person or through an advocate, failing which the matter will be decided as per law in your absence.

(BY ORDER OF THE COURT)

**M/s. K. RAVI KANTH**
**Advocates**
# 42-858, Main Road
Moula-Ali, Hyderabad

BEFORE THE DEPUTY REGISTRAR
OF CHITS/ARBITRATOR
ERRAGADDA AT HYDERABAD SOUTH.
ABR.CF.No. 475 of 2022

Between:-
**M/s. Margadarsi Chit Fund Pvt.Ltd.,**
Lakdikapul Branch, rep by its Foreman/ Branch Manager ...Petitioner/Disputant
AND
**Mr. B. Yugandhar and Others** ...Respondents/Opponents

To,
**Opponent No.1:**
Mr. BANDARI YUGANDHAR, S/O B ANKUSH, DOB: 30/05/1980, OCC: PROPRIETOR, M/S. YUGANDER MEDIA WORKS, P.NO.266, ROAD NO.3 MLR COLONY, DAMMAIGUDA, ECIL, HYDERABAD-500062.
**Opponent No.2:**
Mr. SARAVANA KUMAR KANNAVARDHA RAJ, S/O VARDHARAJ NARAYAN KANNA, DOB: 22.09.1989, OCC: PROPRIETER, M/S. MOMENTZ PHOTOGRAPHY, P.NO.129, H.NO. 26-6, CHANAKYAPURI, ANANDBAGH, HYDERABAD-500047. R/O. H.NO.12-1-1119/269, NORTHLALGUDA, SECUNDRABAD-17
**Opponent No.3:**
Mr. GUREDDY PRATHAPA REDDY, S/O G KODANDARAMI REDDY, DOB: 01/06/1974, OCC: PROPRIETOR, M/S. R. GRILL MULTICUISINE RESTAURANT, 5-7-397/1, SRI RAM NAGAR, BN REDDY, VANASTHALIPURAM, HYDERABAD-500070., R/O. F.NO.501, SRI RKS BRUNDAVANAM, APTS, NEAR ANDHRA BANK, PUPPALAGUDA, RAJENDRA NAGAR, HYDERABAD-500030.
**Opponent No.4:**
Mr. VANNEBOYNA VENU GOPAL S/O V SAILOO, DOB:12.09.1972, OCC: PROPRIETOR, M/S.VEDIO GRAPHY, 4-1-1/25/1/3, BOGGULAKUNTA GOVT HOSPITAL, KINGKOTI, HYDERABAD-500094.

Please take notice that the above Dispute is filed against you for recovery of **Rs.4,20,261/-** (Rupees Four Lakhs Twenty Thousand Two Hundred Sixty One Only) and the same is posted to **06-06-2023** for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator Erragadda at Hyderabad (South), At 03:00 P.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//
**Sd/- FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY**

BEFORE THE DEPUTY REGISTRAR
OF CHITS/ARBITRATOR
ERRAGADDA AT HYDERABAD SOUTH.
ABR.CF.No. 479 of 2022

Between:-
**M/s. Margadarsi Chit Fund Pvt.Ltd.,**
Lakdikapul Branch. rep by its Foreman/ Branch Manager ...Petitioner/Disputant
AND
**Mr. B. Pratul and Others** ...Respondents/Opponents

To,
**Opponent No.1:**
Mr. BUTTA PRATUL S/O B SIVA NEELAKANTA DOB: 29/03/1991, OCC: DIRECTOR, M/S. PRATHUL AUTO MOBILES P LTD, 4-14, BUTTA HOUSE, KPHB ROAD, MADHAPUR, HYDERABAD-500089., R/O. PLOT NO.110, ROAD NO.72, PRASHASAN NAGAR, JUBILEE HILLS, HYDERABAD-500033.
**Opponent No.2:**
Mr. BUTTA SIVA NEELAKANTA S/O LATE B SOMASEKHARAM, DOB: 06/06/1962, OCC: DIRECTOR, M/S. Butta Convention services, (p) LTD, 1-92/1/24/A, Khanamet (v), Serilingam pally, HYDERABAD-500032. R/O. PLOT. NO.110, ROAD NO.72 PRASHASAN NAGAR, JUBILEE HILLS, HYDERABAD-500033.
**Opponent No.3:**
Mr. ERASU PRADEEP REDDY, S/O E AYYAPU REDDY, DOB: 25.05.1959, OCC: DIRECTOR, M/S. PAVANI POLYMERS (P) LTD, GADIVEMULA(V),,, NANDYALA, KURNOOL DISTRICT-500000., R/O. H.NO.8-2-622, FALCON CREAST APTS, B BLOCK, SECOND FLOOR, ROAD NO.10, BANJARA HILLS, HYDERABAD-500034.
**Opponent No.4:**
Mrs. ERASU PAVANI REDDY) W/O E PRADEEP REDDY, DOB: 30/07/1966, OCC: DIRECTOR, M/S.PAVANI POLYMERS (P) LTD, GADIVEMULA(V), NANDYALA, KURNOOL DISTRICT-500000., R/O. H.NO.8-2-622, FALCON CREAST APTS, B BLOCK, SECOND FLOOR, ROAD NO.10, BANJARA HILLS, HYDERABAD-500034.
**Opponent No.5:**
MRS BUTTA RENUKA W/O B S NEELAKANTA, DOB: 21/06/1972, OCC: DIRECTOR, M/S. TEJASWI JEWELLERS P. LTD, 6-3-883/2/a/1, TEJASWI PLAZA, TANISHA SHOW ROOM, PANJAGUTTA, HYDERABAD-500082. R/O. PLOT. NO. 110, ROAD NO.72 PRASHASAN NAGAR, JUBILEE HILLS, HYDERABAD-500033.

Please take notice that the above Dispute is filed against you for recovery of **Rs.3,91,959/-** (Rupees Three Lakhs Ninety One Thousand Nine Hundred Fifty Nine Only) and the same is posted to **06-06-2023** for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator Erragadda at Hyderabad (South). At 03:00 P.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//
**Sd/- FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY**

## మాతృ వియోగం కలిగిన మంచిరెడ్డికి మంత్రి సబితాఇంద్రారెడ్డి పరామర్శ



కిషన్‌రెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, మే 19 ప్రభాతవార్త:** మాతృ వియోగం కలిగిన రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. వయోవృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కిషన్‌రెడ్డి తల్లి మంచిరెడ్డి పద్మమ్మ (92) కన్నుమూశారని సమాచారం అందడంతో స్పందించిన ఆమె కిషన్‌రెడ్డి స్వగ్రామం ఎలిమినేడుకు శుక్రవారం తరలివచ్చారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి పద్మమ్మ (92) భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం కిషన్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, మే 19 ప్రభాతవార్త :** ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 60 మంది లబ్ధిదారులకు షాదిముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళల వివాహానికి షాదిముబారక్, కళ్యాణలక్ష్మిపథకాలు ఎంతగానో తోడ్పడుతున్నాయన్నారు. మహిళలకు ఎళ్లవేళలా అందుబాటులోఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. మలక్‌పేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అంబర్‌పేట డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, సైదాబాద్ మండల ఆర్ఐ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలి : సిపిఎం నాయకులు



పుచ్చలపల్లి వర్ధంతి సభలో ప్రసంగిస్తున్న సిపిఎం నాయకులు

**తుర్కయంజాల్, మే 19 ప్రభాతవార్త :** సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాత, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి,నిరాడంబర జీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిసభ తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడలో సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ సుందరయ్య ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికీ ప్రజా శ్రేయస్సు కోసం, సమసమాజ స్థాపన కోసం, అసమానతలు అంటరానితనానికి వ్యతిరేకంగా కుల వివక్షత వ్యతిరేక పోరాటాలను తన ఇంటి నుండి ప్రారంభించారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సుందరయ్యను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో గుడిసెల పోరాటం చేయబోతున్నామని అందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల యాదయ్య, తుర్కయంజాల్ మున్సిపాలిటీ సిపిఎం కన్వీనర్ డి.కిషన్, నాయకులు ఎం సత్యనారాయణ, పెంటయ్య, ప్రకాష్‌కారత్, కొండిగారి శంకర్, కృష్ణ, శారద, శంకరయ్య, ఆశీర్వాదం, శివప్రసాద్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ జ్యోతికిశోర్

**సరూర్‌నగర్, మే 19 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 44వ డివిజన్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ ధరంకార్ జ్యోతి కిశోర్ కోరారు. శుక్రవారం డివిజన్‌లోని న్యూ సర్వోదయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు ప్రజలకు వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి డ్రాప్స్ వేసి అద్దాలు ఉచితంగా ఇస్తారనీ అవసరమైన వారికి ఆపరేషన్లు కూడా చేస్తారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో న్యూ సర్వోదయనగర్, సర్వోదయనగర్, శివాజీనగర్‌లకు చెందిన సంక్షేమ సంఘం నాయకులు ప్రతాప్ రాయ్, గౌరి, నాగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## శివసాయినగర్‌లో మహా మృత్యుంజయ హోమం

**సరూర్‌నగర్, మే 19 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్‌లో మహా మృత్యుంజయ హోమం నిర్వహించారు. మాస శివరాత్రిని పురస్కరించుకొని కాలనీలోని శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో హోమంతో పాటు మహాన్యాసపూర్వకం ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీకి చెందిన వెంకట కృష్ణారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి యువత ముందుకు రావాలి: దేప భాస్కర్‌రెడ్డి



దేప భాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

**సరూర్‌నగర్, మే 19 ప్రభాతవార్త:** కాం గ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి యువత ముందుకు రావాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని కందుకూరు మండలం, జల్‌పల్లి మున్సిపాలిటీలకు నూతనంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన దంతోజు నర్సింహాచారి, షేక్ ఫజిల్ ఖాద్రిలు శుక్రవారం భాస్కర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు తమ నియామకానికి సహకరించినందుకు ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి యువతే వెన్నుముక అనీ యువత రాజకీయాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదారి మహేష్ యాదవ్, మహ్మద్ యాసిన్, రవి, రాజు, కొమ్ము లక్ష్మణ్, చింటు, నాని తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట బిజెపిలో వర్గ పోరు

### త్యాగాలు మావి.. పదవులు మీకా..

### సీనియర్ నాయకులను అణగదొక్కుతున్నారు

### దశాబ్దాలుగా జెండా మోస్తున్న ఇంకా అవమానాలు - వలసవాదులకు అందలం

### సోషల్ మీడియాలో బిజెపి సీనియర్ నాయకుల ఆవేదన

**ఎల్.బి.నగర్, మే 19 ప్రభాతవార్త :** దశాబ్దాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న వారికి అవమానాలు ఎదురవుతున్నాయని పలువురు బిజెపి సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి దశ నుంచి పార్టీ పటిష్టత కోసం పనిచేసిన వారిని పక్కనపెట్టి ఇటీవల వలస వచ్చిన వారికి అందరం ఎక్కిస్తున్నారని పలువురు పార్టీ నాయకుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట డివిజన్లో బిజెపి నాయకుల మధ్య వర్గ పోరు కొనసాగుతోంది. పార్టీ కోసం అహర్నిశలు పాటుపడుతూ అధిష్టానం ఏ కార్యక్రమం ఇచ్చిన విజయవంతంచేస్తున్న తమకు పార్టీలో అవమానాలు ఎదురవుతున్నాయని పలువురు సీనియర్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. పార్టీ కోసం కష్టపడిన తమకు కార్పొరేటర్ టికెట్లు ఇవ్వలేదని చివరికి పార్టీ పదవులలో కూడా అవకాశం కల్పించకుండా తమను అవమానాలకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని పలువురు సీనియర్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. పార్టీ పటిష్టత కోసం పనిచేసిన సీనియర్ నాయకులకు కొత్తపేట డివిజన్లో కార్పొరేటర్ టికెట్ కేటాయించలేదని, పార్టీలో సరైన గుర్తింపు ఇస్తామని నచ్చజెప్పి ఎన్నికల అనంతరం తమను పూర్తిగా విస్మరించారని దీంతో పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నూతన జిల్లా కమిటీలో కూడా సీనియర్లకు ఎందుకు అన్యాయం చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. పార్టీ బలోపేతానికి, ఎన్నికల్లో ప్రచారానికి, ఎన్నికల్లో విజయం సాధించడానికి సీనియర్లు పడిన శ్రమను గుర్తించడం లేదన్నారు. కార్పొరేటర్ ఎన్నికల అనంతరం చివరికి పార్టీ పదవులలో కూడా తమకు సముచిత స్థానం కల్పించకపోయినా పార్టీ పదవులు కూడా ఇవ్వకుండా తీవ్రంగా అవమానించడం ఎంతవరకు సమంజసం అని పలువురు సీనియర్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేటర్ ఎన్నికల సమయంలో టికెట్ త్యాగం చేశాము, పార్టీ పదవులలో కూడా త్యాగం చేశామని అయినప్పటికీ గురువారం నాగోల్‌లో జరిగిన ఓబిసి ఆత్మీయ సమ్మేళనం సభ విషయంలో కూడా బీసీ నాయకులను అవమానపరిచే విధంగా ఎందుకు వ్యవహరించారని సీనియర్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. చైతన్యపురి నుంచి కొత్తపేట డివిజన్ మీదుగా భారీ ఊరేగింపు నిర్వహించారని పెద్దఎత్తున ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో కూడా తమ ఫోటో పెట్టకుండా అవమానించారని సీనియర్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ పార్టీ పటిష్టత కోసం పనిచేసిన వారిని పక్కనపెట్టి ఇటీవల వలసవచ్చిన వారిని అందలమెక్కిస్తూ తమకు పార్టీ తీరని అన్యాయం చేస్తుందని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టికెట్లు ఇవ్వకపోయినా పార్టీ పదవులు దక్కకుండా చేసిన తాము పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తామని, నియోజకవర్గంలో డివిజన్లో పార్టీని నవ్వుల పాలు కాకుండా నాయకులు చూడాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్లకు గుర్తింపు ఇవ్వకపోవడంపై బీజేపీ సీనియర్ నాయకులు సోషల్ మీడియా ద్వారా తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధిష్టానం ఈ విషయంపై దృష్టి సారించి పార్టీ బలోపేదానికి కృషి చేస్తున్న సీనియర్ నాయకులకు సరైన గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఈ నెల 22న చంపాపేటలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**సైదాబాద్, మే 19 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం చంపాపేటలోని సామ సరస్వతి కన్వెన్షన్ హాల్‌లో సోమవారం జరుగనున్నట్లు భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి తరుణ్ చుగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి సునిల్ బన్సాల్, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ, జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్‌తో పాటు ఇతర జాతీయ నాయకులు మార్గదర్శనం చేయనున్నట్లు ఆయన తెలిపారు. మహా జన్ సంపర్క్ అభియాన్, రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితి-మన భూమిక, పార్లమెంట్ ప్రవాస్ యోజనలో భాగంగా కేంద్రమంత్రుల రాష్ట్ర పర్యటనల నివేదికలు,బూత్ సశక్తీకరణ్ అభియాన్‌పై నివేదిక, పోలింగ్ బూత్ పరిధిలో గోడలపై వ్రాతలు-నివేదిక, తీర్మాణాలు, సంస్థాగత విషయాలు, భవిష్యత్ కార్యక్రమాల యోజన తదితర అంశాలు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించనున్నట్లు సురేందర్‌రెడ్డి తెలిపారు.

## బిజెపి అధికారంలోకి రావడం ఖాయం



హరిగౌడ్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**సైదాబాద్, మే 19 ప్రభాతవార్త:** నాగోలులో జరిగిన ఓబిసి ఆత్మీయ సమ్మేళనంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి లింగాల హరిగౌడ్‌ను మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్‌లు ఘనంగా సన్మానించారు. అనంతరం హరిగౌడ్ మాట్లాడుతూ ఈ ఏడాది చివర్లో జరిగే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణాలో బిజెపి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. బిసిలతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల మద్దతు బిజెపికి ఉందన్నారు.

## ప్రగతినగర్‌లో ఎంపి నిధులతో సిసి కెమెరాల ఏర్పాటు: మల్‌రెడ్డి రాంరెడ్డి

**సైదాబాద్, మే 19 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్ ప్రగతినగర్‌లో సిసి కెమరాలు ఏర్పాటు చేయడానికి మల్కాజ్‌గిరి ఎంపి రేవంత్‌రెడ్డి రూ.4లక్షలు మంజూరు చేసినట్లు ఎల్‌బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. తాను ప్రగతినగర్‌లో పర్యటించిన సమయంలో సిసి కెమరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరడంతో ఎంపి రేవంత్‌రెడ్డి సహకారంతో 24 గంటల్లోనే రూ.4లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి, శ్రవణ్, పరమేష్, వెంకటేష్, రాము యాదవ్, యాదయ్య, నారాయణ, కిరణ్, రణధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో రాణించినపుడే దేశ ప్రగతి : కార్పొరేటర్ సుజాతానాయక్

**వనస్థలిపురం, మే 19 ప్రభాతవార్త :** యువత క్రీడలలో రాణించాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ సుజాతానాయక్ పేర్కొన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో క్రీడాసామాగ్రిని డివిజన్ పరిధిలోని సప్తగిరి హిల్స్ కాలనీలో క్రీడాకారులకు కార్పొరేటర్ సుజాతానాయక్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలలో మానసిక ఉల్లాసం ఏర్పడి ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. దేశ ప్రగతికి క్రీడలు ఎంతో ప్రాధాన్యత వహిస్తాయని, క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడలలో రాణించి, దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యతోపాటు క్రీడలలో రాణించాలన్నారు. నిత్య సాధనతో తాము ఎంచుకున్న క్రీడలలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చంద్రమౌళిచారి, గోపిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట చెరువు స్మశాన వాటికను వైకుంఠ ధామంగా తీర్చిదిద్దేందుకు నిధులివ్వండి

**నాచారం, మే 19 ప్రభాతవార్త :** నాచారం ఎర్రగుంట చెరువు స్మశాన వాటికను వైకుంఠదామంగా తీర్చిదిద్దేందుకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్, స్టాండింగ్ కమిటి సభ్యురాలు శాంతిశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడారు. స్మశాన వాటికను అభివృద్ధి చేసేందుకు ఇదివరకే విజ్ఞప్తులు చేయడం జరిగిందని అయినా నిధులు మంజూరు కాలేదని మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ లోకేష్ కుమార్‌లకు విజ్ఞప్తి చేశారు. అందుకు వారు స్పందించి తదుపరి స్టాండింగ్ కమిటీలో తప్పకుండా హిందు స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని హామినివ్వడం జరిగింది.

## చెరువులు, కుంటలవద్ద ప్రమాద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు : ఇన్‌స్పెక్టర్ మన్మోహన్

**అబ్దుల్లాపూర్‌మెట్, మే 19 ప్రభాతవార్త :** అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలో చెరువులు, లోతైన కుంటల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ.మన్మోహన్ తెలిపారు. గురువారం ఇద్దరు యువకులు తన స్నేహితులతో పాటుగా సంఘీ నగర్ గ్రామ శివారులోని చెరువు వద్దకు ఈత కోసమని వచ్చి ప్రమాదవశాత్తూ అందులో పడి చనిపోవడం జరిగింది. ఇంతకు ముందు కూడా ఇదేవిధంగా గండి చెరువు గ్రామ పరిధిలో కూడా ఇద్దరు యువకులు ఈత కోసమని వచ్చి ప్రమాదవశాత్తూ అందులోపడి చనిపోవడం జరిగిందని పేర్కొన్నారు. పిల్లలు, పెద్దలు ఎలాంటి ప్రమాదాలు భారిన పడకుండా తగిన జాగ్రత్తలు ప్రజలు పాటించి, సహకరించాలని ఇన్‌స్పెక్టర్ కోరారు.

## రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తాం: చల్లా నర్సింహారెడ్డి



రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, మే 19 ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండాలను ఎగురవేస్తామని డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. రెండవ సారి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా శుక్రవారం ఆయన జిల్లాలోని మహేశ్వరం నియోజకవర్గంతో పాటు ఎల్‌బినగర్, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్, చేవెళ్ళ, శేరిలింగంపల్లి, షాద్‌నగర్ తదితర అసెంబ్లీ నియోజకవర్గాల నుండి నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శాలువాలు, పుష్పగుచ్ఛాలతో రేవంత్‌రెడ్డిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసిసి అధ్యక్షునిగా మరోసారి తనకు అవకాశం కల్పించడం తనపై బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఎల్లవేళలా పార్టీకి సేవలందిస్తున్న కాంగ్రెస్ సీనియర్లను, పార్టీకి పట్టుగొమ్మల్లాంటి కార్యకర్తలను కలుపుకొని పోయి తెలంగాణలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వచ్చేలా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శులు వీర్లపల్లి శంకర్, బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సంకేపల్లి సుధీర్‌రెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, చిలుక మధుసూదన్‌రెడ్డి, ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బంగారు బాబు, దేవగోని కృష్ణ, భరత్, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, కొత్తకుర్మ శివకుమార్, దండెం రాంరెడ్డి, కార్పొరేటర్లు చల్లా కవితాబాల్‌రెడ్డి, సిద్దాల మౌనిక శ్రీశైలం, సంజయ్‌యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ, ఐతరాజు భాస్కర్, కీసర యాదిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాదచారుల భద్రతకోసం పెలికాన్ సిగ్నల్స్ : ట్రాఫిక్ డిసిపి అశోక్‌కుమార్



పెలికాన్ సిగ్నల్స్‌ను ప్రారంభిస్తున్న ట్రాఫిక్ డిసిపి అశోక్‌కుమార్

**మలక్‌పేట, మే 19 ప్రభాతవార్త :** సేఫ్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా పాదచారుల భద్రతే ముఖ్య ఉద్దేశ్యంగా పెలికాన్ సిగ్నళ్లు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ట్రాఫిక్ డీసీపీ అశోక్‌కుమార్ తెలిపారు. మలక్‌పేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యశోద ఆసుపత్రి, మలక్‌పేట రైల్వేస్టేషన్ టీ జంక్షన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన పెలికాన్ సిగ్నళ్లు పాదచారులతో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డీసీపీ మాట్లాడుతూ పెలికాన్ సిగ్నళ్ల వద్ద వాలంటీర్లు ట్రాఫిక్ ఆపి... పాదచారులను భద్రంగా రోడ్డు దాటిస్తారని తెలిపారు. పాదచారులు ఎక్కడవడితే అక్కడ రోడ్డు దాటకుండా నియంత్రించడం ద్వారా వాహనదారులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 8 గంటలనుంచి రాత్రి 8గంటలవరకు ఇద్దరు వాలంటీర్లు సిగ్నళ్లను నిర్వహిస్తారని తెలిపారు. వాహనదారులు, పాదచారులు వాలంటీర్లకు, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రసాద్, ట్రాఫిక్ ఏసీపీలు సత్యనారాయణ, సంపత్‌కుమార్, మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జ్యోత్స్న, ట్రాఫిక్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి : ఎల్‌బినగర్ ఫాస్టర్స్



పోస్టర్‌ను విడుదల చేస్తున్నరెవరెండ్ దేవానంద్ తదితరులు

**మన్సూరాబాద్, మే 19 ప్రభాతవార్త:** సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించే క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనం అలయ్ బలయ్ కార్యక్రమంలో ఎల్‌బినగర్ ప్రాంతం నుండి అధిక సంఖ్యలో ఫాస్టర్‌లు, క్రైస్తవులు పాల్గొని విజయవంతం చేయాలని ఎల్‌బినగర్ ప్రాంత ఫాస్టర్స్, క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రేవ దేవానంద్, కేవిఎన్ జాకబ్‌లు కోరారు. మన్సూరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ క్రైస్తవుల సమస్యలతో పాటు ప్రభుత్వ పథకాల లబ్ధి, సంఘం అభివృద్ధికి తీసుకోవాల్సిన సలహాలు ఉంటాయన్నారు. ఈ సమావేశానికి మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొంటారని, పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బివి ప్రసాద్, ఏసుపాదం, టైటస్, బాబు, శ్యాం, శిఖామణి, కొంగర నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటి సమస్యను అరికట్టరా : శ్రీవాణి



రోడ్డుపైన ఉన్న మురికినీరును తీస్తున్న శ్రీవాణి

**ఎల్.బి.నగర్, మే 19 ప్రభాతవార్త :** రోడ్లపై మురుగునీరు ఏరులై పారుతుంటే అధికారులు ఎందుకు పాటించుకోవడంలేదని సరూర్‌నగర్‌డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 7రోజులలో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం పనులను ప్రారంభించాలని ఆమె డిమాండ్ చేశారు. డివిజన్‌లోని హుడా కాంప్లెక్స్ సౌమ్య అపార్ట్‌మెంట్స్ ఎదురుగా మురుగునీరు చెరువులాగా నిలుస్తుందని శుక్రవారం కార్పొరేటర్ మురుగునీటి పరిస్థితిని పరిశీలించారు. మురుగునీరు సమస్య పరిష్కరించాలని గత రెండు సంవత్సరాలుగా అధికారులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన కూడా ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. డ్రైనేజీ మురుగునీటి కంపుకొడుతోందని ఆ దారి గుండా వెళ్లాలంటే స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## నిస్వార్థ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య

**ఎల్.బి.నగర్, మే 19 ప్రభాతవార్త :** కమ్యూనిస్టు పార్టీ నిర్మాతల్లో ముఖ్య నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐయం పార్టీ నందనవనంశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సీపీఎం పార్టీ శాఖ కార్యదర్శి రామావత్ పాండునాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సీపీఎం ఎల్‌బినగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య పాల్గొని పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనేక ప్రజాపోరాటాలు నిర్వహించి పరిష్కారం చూపిన నిస్వార్థ కమ్యూనిస్టు నాయకుడు కులరహిత, పేదలులేని సమాజం కోసం కలలుకన్నా అవిశ్రాంత పోరాట యోధుడు పుచ్చలపల్లి అని కొనియాడారు. నేటి పాలకులు ప్రజాసమస్యలు పక్కన పెట్టి పదవులే ఎజెండగా పని చేస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు. సుందరయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు.

## కలుషిత నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు: కార్పొరేటర్ అరుణ

**సైదాబాద్, మే 19 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్‌లో కలుషిత నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. పూసలబస్తీలో కలుషిత నీరు వస్తుందన్న స్థానికుల ఫిర్యాదుతో శుక్రవారం వాటర్‌వర్క్స్ అధికారులతో కలసి బస్తీలో పర్యటించి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమ నాయకుడు లక్ష్మణ్‌చారి కుటుంబానికి అండ : మంత్రి మల్లారెడ్డి

**జవహర్‌నగర్, మే 19 ప్రభాతవార్త :** లక్ష్మణ్‌చారి కుటుంబానికి అండగా ఉంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం రాత్రి జవహర్‌నగర్‌కు చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు బాగోజు లక్ష్మణ్‌చారి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి మల్లారెడ్డి శుక్రవారం బిఆర్ఎస్ అధ్యక్షులు కొండల్‌ముదిరాజ్, మేయర్ మేకల కావ్యలతో కలిసి శివాజీనగర్‌లోని లక్ష్మణాచారి నివాసానికి చేరుకొని ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ లక్ష్మణ్‌చారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొంతం సందీప్‌రెడ్డి

**సరూర్‌నగర్, మే 19 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడకు చెందిన కొంతం సందీప్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకూర్ల రవికాంత్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రవికాంత్‌గౌడ్ మాట్లాడుతూ జిల్లా యువజన కాంగ్రెస్‌లో తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.

## ఉత్తమ విద్యార్థులకు అవార్డుల బహూకరణ



ఉత్తమ విద్యార్థులతో వాసవి క్లబ్ ప్రతినిధులు

**వనస్థలిపురం, మే 19 ప్రభాతవార్త :** విద్యార్థులు ఇష్టపడి చదివితే తాము ఎంచుకున్న రంగాల్లో రాణిస్తారని వాసవి క్లబ్ రీజియన్ ఛైర్మన్ అత్తులూరి మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనస్థలిపురం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనబర్చిన 4గురు విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి అవార్డులను మల్లికార్జునరావు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతస్థానాలలో ఉండి,సమాజ నిర్మాణానికి సహకరించాలన్నారు. ఆర్యవైశ్య విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వి102ఎ గవర్నర్ కొత్రికె భాస్కర్‌గుప్త, ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ విట్టా దూరయ్య, ఎర్రమల్లు శ్రవణ్ కుమార్, మర్యాల చంద్రమౌళిగుప్త, కొత్తమాసు రమేష్, నర్సింహ్మగుప్త, ఆలేటి రవికుమార్, వాసవి క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాసాబ్ చెరువును కబ్జాకోరలనుండి కాపాడాలి : అఖిల పక్ష నాయకులు

**తుర్కయంజాల్, మే 19 ప్రభాతవార్త :** తుర్కయాంజల్ పరిధిలోని మసాబ్ చెరువును కబ్జాకోరలనుండి కాపాడి రీ సర్వే జరిపి చెరువు చుట్టూ హద్దులను ఏర్పాటు చేయాలని తుర్కయాంజల్ మున్సిపాలిటీ అఖిలపక్షం నాయకులు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందచేసారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఏది ఏమైనా చెరువును కబ్జాను అడ్డుకొని తీరుతామని, అక్కడినుండి ప్రభుత్వ అధికారులతో మాట్లాడి శుక్రవారం మట్టిపోయించడం ఆపిస్తానని ఈ రెండు రోజుల్లో తనే స్వయంగా చెరువును సందర్శించి అక్రమార్కుల పని పడతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టి.పి.సి.సి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు బచ్చిగళ్ళ రమేష్, తుర్కయాంజల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, కాంగ్రెస్, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్లు కొశిక ఐలయ్య, కళ్యాణ్ నాయక్, కౌన్సిలర్ కొంద్రు మల్లేష్, నాయులు రావుల విరేశం, వద్దిగళ్ళ బాబు, పుల్లగురం విజయానంద్, కొంతం యాదిరెడ్డిరెడ్డి, గుత్తా మహేందర్ రెడ్డి, గుడ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.